మంచిమాట
మనిషి శరీరాన్ని ధరించినప్పుడు
సాక్షాత్తు భగవంతుడైనా సరే
బాధలను అనుభవించి
తీరవలిసిందే..
అందుకే దృష్టి బాధలపై
ఉంచకుండా
పరిష్కారం పై ఉంచండి...
- స్వామీ వివేకానంద

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

అభినందనలు అయినా..
సంతాపం అయినా...
వ్యాపార ప్రకటన అయినా...
విషయం ఏదైనా..
అతి తక్కువ ఖర్చుతో
ఎక్కువ మందికి చేరవేసే చక్కటి వేదిక
విశాఖ సమాచారమ్
దినపత్రిక
Contact :
9100986584, 95535 74250

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, Rajahmundry, Kakinada, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

RNI No.52722/90 సంపుటి : 38 సంచిక : 127 విశాఖపట్నం, 21 ఫిబ్రవరి 2026 శనివారం E-mail : vspnews@gmail.com పేజీలు : 8 వెల : రూ.2.00

## పోలీస్ క్రీడలు ప్రారంభించిన మంత్రి అనిత

**పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి**



**అమరావతి, విశాఖ సమాచారమ్, ఫిబ్రవరి 20 :** అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరులకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్న తరుణంలో, ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలు ఇక్కడ జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది.

## భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు



**కంప్యూటింగ్ పరికరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన**

**డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి**

**స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్‌లాంటి పారిశ్రామిక క్లస్టర్లు**

**ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**

**పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపి ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, విశాఖ సమాచారమ్, ఫిబ్రవరి 20 :** అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకు న్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి

మిగతా 2లో



## వైకాపా ఎమ్మెల్సీలు క్షమించరాని పాపం చేశారు : మంత్రి లోకేశ్

**అమరావతి, విశాఖ సమాచారమ్, ఫిబ్రవరి 20 :** వైకాపా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. చెప్పులు వేసుకొని దేవుడి ఫొటోతో సభలోకి వెళ్లినట్లు సాక్ష్యం చూపించగలరా అని బొత్స సవాల్ విసరగా.. స్పందించిన నారా లోకేశ్ ఎక్స్‌లో తాజాగా ఓ వీడియోను పోస్టు చేశారు. చెప్పులు, బూట్లు వేసుకొని దేవుడి ఫొటో పట్టుకెళ్లిన ఫొటోలు, వీడియోను విడుదల చేశారు. "మీకు దేవుడంటే భక్తి, భయం లేదు. హిందువుల మనోభావాలంటే లెక్క లేదు. బూట్లు, చెప్పులతో వేంకటేశ్వరస్వామి చిత్రపటాలను పట్టుకొని మహాపరాధం చేశారు. కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్లడం క్షమించరాని పాపం" అని లోకేశ్ మండిపడ్డారు.

ఏపీ శాసనమండలిలో ఇవాళ ఉదయం గందరగోళ పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ ద్వారా తితిదేకు నెయ్యి సరఫరాపై చర్చించాలని వైకాపా సభ్యులు రవిబాబు, తూమాటి మాధవరావు, మంగమ్మ ఇచ్చిన వాయిదా తీర్మానాలను మండలి ఛైర్మన్ కొయ్యె మోషేను రాజు తిరస్కరించారు. దీంతో సభలో వైకాపా ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. వేంకటేశ్వర స్వామి ఫొటోలు, ప్లకార్డులు పట్టుకుని పోడియం చుట్టుముట్టి ఆందోళనకు దిగారు. సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. వైకాపా ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుని ఫొటో పట్టుకుని నిరసన చేశారు. వైకాపా ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో నిరసన తెలపడంపై అధికార పక్ష సభ్యుల తీవ్ర అభ్యంతరం తెలిపారు.

## ఇనాం భూముల సమస్య త్వరలోనే పరిష్కారం : మంత్రి అనగాని



**అమరావతి, విశాఖ సమాచారమ్, ఫిబ్రవరి 20 :** రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే డిజిటల్ వ్యవస్థ కిందకు తీసు కొచ్చినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో తెలిపారు. పాత రికార్డులు స్కాన్ చేసి, శాశ్వత డిజిటల్ గుర్తింపుతో భద్ర పరుస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ శాఖకు బడ్జెట్ కేటాయింపులపై అసెంబ్లీలో మంత్రి మాట్లాడారు. 22ఏ నిషేధిత జాబితా భూముల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. 22ఏ భూముల తొలగింపు సులభతరం చేసేలా అధికారాల బదలాయింపు చేస్తున్నామన్నారు.

జాబితా నుంచి ప్రైవేట్ భూములను తొలగించే అధికారం ఆర్డీవోలకు అప్పగించినట్లు వివరించారు. "భూములను 22ఏలో చేర్చాలంటే రిజిస్టర్డ్ పోస్ట్, ఈ కేవైసీ ద్వారా నోటీసులు ఇవ్వాలి. కచ్చితమైన విచారణ చేసి, సరైన కారణాలతో ఉత్తర్వులు ఇవ్వాలి. పదేళ్ల క్రితం కేటాయించిన ఇళ్ల స్థలాలకు పూర్తి హక్కులు ఇస్తున్నాం. ఇనాం భూములపై జీవోఎం త్వరలోనే పరిష్కారం చూపిస్తుంది. రికార్డులు ట్యాంపర్ చేసేందుకు వీల్లేకుండా చర్యలు చేపట్టాం" అని అనగాని వివరించారు.

## 'సర్' విధుల్లో జ్యుడిషియల్ అధికారులు సుప్రీం అసాధారణ నిర్ణయం



**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్‌లో కొన సాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం మధ్య నిందల పర్వం కొనసాగుతోందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది దురదృష్టకర పరిణామమని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా అసాధారణ నిర్ణయం తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం ఈ ప్రక్రియలో సాయం చేసేందుకు

తరువాయి 2లో..

## గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు

**నది కాలుష్యం కాకుండా కాపాడుతాం**

**అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**



**అమరావతి, విశాఖ సమాచారమ్, ఫిబ్రవరి 20 :** ఏపీ అసెంబ్లీ సమావేశాలుఏడో రోజు ప్రారంభ మయ్యాయి. సభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. గోదావరి పుష్కరాల సందర్భంగా నది కాలుష్యం జరగకుండా తీసుకునే

తరువాయి 2లో..

## మంత్రివర్గ ఉపసంఘం భేటీ

**పరిపాలనా భవనాల నిర్మాణంపై చర్చ**



**అమరావతి, విశాఖ సమాచారమ్, ఫిబ్రవరి 20 :** ఐకానిక్ టవర్స్‌లోనే డీజీపీ ఆఫీసు ఉండాలా, విడిగా ఉండాలా అనేదానిపై సీఎందే నిర్ణయమని మంత్రి నారాయణ అన్నారు. ఆయన అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యింది. పరిపాలనా

తరువాయి 2లో..

## జనతా వారధి ఉత్తరాంధ్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు PVN మాధవ్



**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్, ఫిబ్రవరి 20 :** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 20-02-2026 శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జనతా వారధి ప్రజలకు ప్రభుత్వానికి వారధి కార్యక్రమంలో భాగంగా బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జనతా వారధి ఉత్తరాంధ్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రజలకు ఎంతో కాలంగా పరిష్కారం కాని సమస్యలను అర్జీలను స్వీకరించి ఈ జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ జనతా వారధి కార్యాలయంలో ప్రతి శుక్రవారం ఒక మీరూ అందు బాటులో ఉంటూ ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి ఎన్ విజయానంద రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, దడి పురుషోత్తం రమేష్, జీ.దామోదర్ యాదవ్, జనతా

తరువాయి 2లో..

## ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ నిరసనలు

**ఢిల్లీ :** దిల్లీలోని భారత్ మండపంలో జరుగుతోన్న ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు ఆందోళన చేపట్టారు. శుక్రవారం వేదిక వద్దకు చేరుకున్న భారత యువజన కాంగ్రెస్ కార్యకర్తల బృందం చొక్కాలు విప్పి నిరసన తెలిపింది. మోదీ, ట్రంప్ చిత్రాలు ఉన్న టీ షర్టులతో.. అర్ధనగ్నంగా హాల్ నెంబర్ 5లోకి ప్రవేశించిన కార్యకర్తలు ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ.. వారు ఆందోళన చేపట్టడంతో సమిట్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే అప్రమత్తమైన దిల్లీ పోలీసులు నిరసనకారులను అరెస్ట్ చేశారు. వీరి ఆందోళనల వల్ల సదస్సుకు కొంత సమయం పాటు అంతరాయం కలిగినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రపంచ దేశాలు పాల్గొంటున్న సదస్సులో ఆందోళనకు పాల్పడిన యూత్ కాంగ్రెస్ నేతలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని దిల్లీ పోలీసులు తెలిపారు. సమిట్‌లోని హాళ్ల వద్ద భద్రతను మరింత




కట్టుదిట్టం చేశామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల తీరును భాజపా నేతలు తీవ్రంగా విమర్శించారు. ఒకపక్క ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఏఐ సమిట్‌ను నిర్వహిస్తుంటే.. మరో పక్క కాంగ్రెస్ కార్యకర్తలు దేశ ప్రతిష్టను

తరువాయి 2లో..

## ఈ ఏడాదిలోనే భూ అయస్కాంతాల ఉత్పత్తి

**దిల్లీ:** వాహన, పునరుత్పాదక ఇంధన రంగం, ఎలక్ట్రానిక్స్‌కు అత్యంత కీలకంగా మారిన అరుదైన భూ అయస్కాంతాల (రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్) ఉత్పత్తి ఈ ఏడాదిలోనే మనదేశంలో ప్రారంభమవుతుందని కేంద్ర గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకవసరమైన కీలక ఖనిజాలను దేశీయంగా, విదేశాల్లో వెలికితీయడంతో పాటు ఇ-వేస్ట్ రీసైక్లింగ్ ద్వారానూ సమీకరిస్తామని.. ఇక్కడ ఫిక్కీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో మంత్రి చెప్పారు. 'కీలక ఖనిజాల కోసం అర్జెంటీనాలో లిథియం గనిని తీసుకున్నాం. కెనడా, ఫ్రాన్స్‌లతోనూ చర్చలు జరిపాం. విధానపరమైన మద్దతు ఇచ్చి ఇ-వ్యర్థాల నుంచీ సంపద సృష్టించే దిశగా అడుగులు వేస్తున్నాం. 2014కి ముందు దేశంలో 1,400 ఖనిజాన్వేషణ ప్రాజెక్టులు ఉండేవి. ఈ రోజు ఆ సంఖ్య 4,000ను మించింది. ఇందుకోసం పనిచేస్తున్న 41 ప్రైవేటు ఏజెన్సీలకు 100% ప్రోత్సాహం అందిస్తున్నాం. దేశీయంగా ఖనిజ శుద్ధి, రిఫైనరీ

తరువాయి 2లో..



# ఎల్బీనగర్ చట్నీస్ హోటల్‌లో పేలుడు




**హైదరాబాద్:** ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో పేలుడు సంభవించింది. భారీ శబ్దానికి వినియోగదారులు పరుగులు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు హోటల్ సిబ్బందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇడ్లీ స్టీమర్‌లో పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న ఎల్బీనగర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అధిక వేడిమి కారణంగానే స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు పేలుడు సంభవించిన కిచెన్‌ను పరిశీలించాయి. ఇడ్లీ స్టీమర్ వేడెక్కడంతోనే పేలుడు సంభవించిందా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 17వ అంతస్తు పైనుంచి పడి.. మిలియనీర్ అనుమానాస్పద మృతి



**థాయ్‌లాండ్ :** ప్రముఖ ఫ్యాషన్ డిజైన్ కంపెనీ ASOS సహ వ్యవస్థాపకుడు క్వెంటిన్ గ్రిఫిత్స్ (58) అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయారు. థాయ్‌లాండ్‌లోని అపార్ట్‌మెంట్ 17వ అంతస్తు బాల్కనీ నుంచి కిందపడి చనిపోయారు. ఎమర్జెన్సీ సర్వీస్ అధికారులు వచ్చి చూసేసరికి ఆయన నేలపై నిర్జీవంగా కనిపించారు. మరణానికి ముందు అపార్ట్‌మెంట్ లోపల ఎలాంటి ఘర్షణ జరిగిన ఆనవాళ్లు లేవని పోలీసులు వెల్లడించారు. అయితే కుట్ర కోణాన్ని మాత్రం వారు తోసిపుచ్చలేదు. పోస్టుమార్టం పూర్తయ్యాక మృతికి గల కారణాలు తెలుస్తాయని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఆ అపార్ట్‌మెంట్‌లోనే ఆయన నివసిస్తున్నట్లు తెలుస్తోంది.

బ్రిటన్ జాతీయుడైన క్వెంటిన్.. 2000 సంవత్సరంలో ప్రారంభమైన 'అసోస్' వ్యవస్థాపకుల్లో ఒకరు. తర్వాత అది బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదిగింది. ఈ సంస్థ ఫ్యాషన్ ఉత్పత్తులను వినియోగించే వారిలో ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సతీమణి మిషెల్ ఒబామా కూడా ఉన్నారు. కాగా..క్వెంటిన్ తన మొదటి భార్య నుంచి విడాకులు తీసుకున్న తర్వాత 2007లో థాయ్‌లాండ్‌కు మకాం మార్చారు. అక్కడ థాయ్ మహిళను వివాహం చేసుకున్నారు. తర్వాత వారిద్దరు కూడా విడిపోయారు. క్వెంటిన్‌కు ముగ్గురు సంతానం. అయితే ఆయనకు, థాయ్ మాజీ భార్యకు మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఇద్దరూ కలిసి నడిపిన సంస్థ నుంచి ఈ మిలియనీర్ రూ.6 కోట్లు దొంగిలించారని ఆమె ఆరోపించారు. అలాగే తనకు తెలియకుండా భూమి, షేర్లను విక్రయించేందుకు దొంగ పత్రాలను సృష్టించారని ఫిర్యాదు చేయడంతో ఆయన అరెస్టయ్యారు కూడా. కానీ తనపై వచ్చిన ఆరోపణలను క్వెంటిన్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం గమనార్హం.

## వ్యాపారి ఇంట్లో సీక్రెట్ వాల్.. దాని వెనుక రూ.కోట్ల బంగారం

**రాజస్థాన్ :** పాత సినిమాల్లో చూపించినట్టుగా రాజస్థాన్ లోని ఒక వ్యాపారి ఇంట్లో సీక్రెట్ వాల్.. దానివెనక రూ.కోట్లు విలువచేసే బంగారమున్న స్ట్రాంగ్‌రూమ్ బయటపడింది. ఇదంతా చూసి ఐటీ సోదాలకు వచ్చిన అధికారులు విస్తుపోయారు. రూ.100కోట్ల పన్ను ఎగవేత ఆరోపణల్లో భాగంగా కన్హా గ్రూప్ కార్యాలయాల్లో సోదాలు జరిగాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ప్రముఖ ఫుడ్ అండ్ బెవరేజ్ సంస్థ కన్హా గ్రూప్ పై పన్ను ఎగవేత ఆరోపణలు రావడంతో మూడు రోజులుగా ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం ఆరు నగరాల్లో ఉన్న 33 ప్రాంతాల్లో బుధవారం నుంచి తనిఖీలు జరుగుతున్నాయి. తొలి రెండు రోజుల్లో గ్రూప్ యజమాని ఇల్లు, ఆఫీస్‌లో అనుమానాస్పద దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక మూడో రోజు సోదాల్లో వారికి సీక్రెట్ వాల్ కనిపించింది. దానిని బద్దలుకొట్టి చూడగా.. వెనక ఒక రూమ్ ఉంది. దానిలో కోట్లు విలువచేసే బంగారు నగలు ఉన్నాయి. ఇప్పుడు ఆ మొత్తాన్ని లెక్కిస్తున్నారు. భారీగా వెలుగుచూసిన ఈ సంపద దర్యాప్తు తీరునే మార్చి వేయనుందని అధికారులు పేర్కొన్నారు. ఇది కేవలం పన్ను ఎగవేత కిందికే రాదని, ప్రభుత్వం కళ్లు గప్పి సంపదను దాచి పెట్టడానికి చేసిన పక్కా ప్లాన్ అని వెల్లడించారు. బంగారంతో పాటు రూ.50లక్షల మేర నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్రూప్‌నకు చెందిన పది బ్యాంక్ లాకర్లు బయటపడ్డాయి. వాటిలో కూడా లెక్కలోకి రాని నగదు, బంగారం ఉండొచ్చని భావిస్తున్నారు.

2008లో ఈ కన్హా గ్రూప్‌ను నట్వర్‌లాల్ స్థాపించారు. ఈ సంస్థ స్వీట్స్, బేకరీ ఉత్పత్తులను విక్రయిస్తోంది. దీని యజమానులు రూ.100 కోట్ల వరకు పన్ను ఎగవేతకు పాల్పడి, ఆ మొత్తాన్ని లగ్జరీ హోటళ్లలో పెట్టుబడి పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ హోటళ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల వేళ కూడా ఈ గ్రూప్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. కస్టమర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో వాటిని కొనసాగించేందుకు అధికారులు అనుమతించారు.

# విద్యుత్ రంగాన్ని వైకాపా సర్వనాశనం చేసింది: మంత్రి గొట్టిపాటి



**అమరావతి, విశాఖ సమాచారమ్, ఫిబ్రవరి 20 :** విద్యుత్ రంగం.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభం అని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. దేశంలో విద్యుత్ సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి.. చంద్రబాబు అని కొనియాడారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం.. విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై రూ.30వేల కోట్ల భారం వేసిందన్నారు. "రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పెట్టుబడిదారులను గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రం నుంచి తరిమికొట్టింది. అప్పుల్లో ఉన్న విద్యుత్ వ్యవస్థను మా ప్రభుత్వం గాడిలో పెడుతోంది. దేశంలో తొలిసారి 13 పైసలు ట్రూడౌన్ చేసిన ఘనత మా ప్రభుత్వానిదే. ఇంటిగ్రేటెడ్ క్లీన్‌ఎనర్జీ పాలసీ ద్వారా 160 గిగావాట్ల విద్యుదుత్పత్తి మా లక్ష్యం. ఆక్వా రైతులకు రూ.1.5కే యూనిట్ విద్యుత్ ఇస్తున్నాం. యూనిట్ కొనుగోలు ధరను రూ.6.35కు తగ్గించి రూ.340 కోట్లు ఆదా చేశాం. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి రాయితీతో పీఎం సూర్యఘర్ అమలు చేస్తున్నాం" అని మంత్రి గొట్టిపాటి సభకు వివరించారు.

# గ్రహాంతర వాసుల సమాచారం బహిర్గతం చేస్తా: ట్రంప్



**అమెరికా :** అమెరికా ప్రభుత్వం వద్ద ఉన్న గ్రహాంతర వాసుల సమాచారాన్ని బహిర్గతం చేస్తామని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఏలియన్ల సమాచారం ఉన్న ప్రభుత్వ ఫైళ్లను గుర్తించి, విడుదల చేయాలని ఈ మేరకు ఫెడరల్ ఏజెన్సీలకు మార్గదర్శకాలు జారీ చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో గ్రహాంతర వాసుల సమాచారం గురించి మాట్లాడిన నేపథ్యంలో ట్రంప్ సమాఖ్య సంస్థలకు తాజాగా ఈ మార్గదర్శకాలు జారీ చేశారు. దశాబ్దాలుగా అనేకమంది అమెరికన్లు తమ ప్రభుత్వం వద్ద ఉన్న గ్రహాంతర జీవుల సమాచారాన్ని తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని ట్రంప్ అన్నారు. అందుకే వాటికి సంబంధించిన ముఖ్యమైన.. ఆసక్తికరమైన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ఒబామా గ్రహాంతర వాసుల ఉనికి గురించి మాట్లాడుతూ ఓ రహస్య విషయాన్ని వెల్లడించారని ట్రంప్ మండిపడ్డారు. ఆయన అలా చేసి ఉండకూడదన్నారు. అయితే ఒబామా చెప్పిన రహస్యం ఏంటనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.

**ఒబామా ఏమన్నారంటే..?**

గతవారం ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఒబామా ఏదోఒక గ్రహంపై గ్రహాంతర వాసులు ఉండే విషయాన్ని తాను బలంగా నమ్ముతున్నానని అన్నారు. కానీ.. ఏలియన్స్‌ను అమెరికాలోని నెవాడలో ఉన్న అత్యంత రహస్య ప్రాంతం 'ఏరియా 51' లో యూఎస్ ప్రభుత్వం నిర్బంధించిందనే ఊహాగానాల్లో నిజం లేదని పేర్కొన్నారు. గ్రహాంతరవాసుల ఉనికికి సంబంధించిన పలు రికార్డులు అమెరికా ప్రభుత్వం దగ్గర ఉన్నట్లు తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా సమాచారం లేదన్నారు. తనకు తెలిసినంతవరకు ఏరియా 51లో ఎటువంటి భూగర్భ కేంద్రాలు లేవని.. ఒకవేళ ఉన్నా అవి ఎక్కడ ఉన్నాయో తెలియవని అన్నారు.

# వ్యాపారి ఇంట్లో సీక్రెట్ వాల్..

## దాని వెనుక రూ.కోట్ల బంగారం

**రాజస్థాన్ :** పాత సినిమాల్లో చూపించినట్టుగా రాజస్థాన్‌లోని ఒక వ్యాపారి ఇంట్లో సీక్రెట్ వాల్.. దానివెనక రూ.కోట్లు విలువచేసే బంగారమున్న స్ట్రాంగ్‌రూమ్ బయటపడింది. ఇదంతా చూసి ఐటీ సోదాలకు వచ్చిన అధికారులు విస్తుపోయారు. రూ.100కోట్ల పన్ను ఎగవేత ఆరోపణల్లో భాగంగా కన్హా గ్రూప్ కార్యాలయాల్లో సోదాలు జరిగాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం..

ప్రముఖ ఫుడ్ అండ్ బెవరేజ్ సంస్థ కన్హా గ్రూప్ పై పన్ను ఎగవేత ఆరోపణలు రావడంతో మూడు రోజులుగా ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం ఆరు నగరాల్లో ఉన్న 33 ప్రాంతాల్లో బుధవారం నుంచి తనిఖీలు జరుగుతున్నాయి. తొలి రెండు రోజుల్లో గ్రూప్ యజమాని ఇల్లు, ఆఫీస్‌లో అనుమానాస్పద దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక మూడో రోజు సోదాల్లో వారికి సీక్రెట్ వాల్ కనిపించింది. దానిని బద్దలుకొట్టి చూడగా.. వెనక ఒక రూమ్ ఉంది. దానిలో కోట్లు విలువచేసే బంగారు నగలు ఉన్నాయి. ఇప్పుడు ఆ మొత్తాన్ని లెక్కిస్తున్నారు. భారీగా వెలుగుచూసిన ఈ సంపద దర్యాప్తు తీరునే మార్చి వేయనుందని అధికారులు పేర్కొన్నారు. ఇది కేవలం పన్ను ఎగవేత కిందికే రాదని, ప్రభుత్వం కళ్లు గప్పి సంపదను దాచి పెట్టడానికి చేసిన పక్కా ప్లాన్ అని వెల్లడించారు. బంగారంతో పాటు రూ.50లక్షల మేర నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్రూప్‌నకు చెందిన పది బ్యాంక్ లాకర్లు




బయటపడ్డాయి. వాటిలో కూడా లెక్కలోకి రాని నగదు, బంగారం ఉండొచ్చని భావిస్తున్నారు.

2008లో ఈ కన్హా గ్రూప్‌ను నట్వర్‌లాల్ స్థాపించారు. ఈ సంస్థ స్వీట్స్, బేకరీ ఉత్పత్తులను విక్రయిస్తోంది. దీని యజమానులు రూ.100 కోట్ల వరకు పన్ను ఎగవేతకు పాల్పడి, ఆ మొత్తాన్ని లగ్జరీ హోటళ్లలో పెట్టుబడి పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ హోటళ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల వేళ కూడా ఈ గ్రూప్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. కస్టమర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో వాటిని కొనసాగించేందుకు అధికారులు అనుమతించారు.

# సునీత యాత్ర.. 'కల్పనా చావ్లా' తరహా ప్రాణాంతక వైఫల్యమే: నాసా సంచలన నివేదిక



**న్యూఢిల్లీ :** భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ వారం రోజుల అంతరిక్ష యాత్ర కాస్తా.. అనివార్య కారణాల వల్ల నెలల పాటు గడిచింది. యావత్ ప్రపంచం ఉత్కంఠగా చూసిన ఆ రోదసి యాత్రపై అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. ఆ మిషన్ 'ప్రాణాంతక వైఫల్యమేనని' అంగీకరించింది. దానిని 'టైప్-ఏ' ప్రమాదంగా అభివర్ణించింది.

వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ మిషన్‌పై నాసా 311 పేజీల నివేదిక విడుదల చేసింది. ఈ సందర్భంగా నాసా చీఫ్ జేర్డ్ ఐజాక్‌మ్యాన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భద్రతాపరమైన హెచ్చరికలను విస్మరించి నాటి నాసా మేనేజ్‌మెంట్, బోయింగ్ మిషన్‌పై ముందుకెళ్లారని వెల్లడించారు. "2024 జూన్‌లో ఈ మిషన్‌ను ప్రయోగించిన వెంటనే సమస్య మొదలైంది. రాకెట్‌కు థ్రస్ట్‌ను ఉత్పత్తి చేసే స్పేస్‌క్రాఫ్ట్ ప్రొపల్షన్ వ్యవస్థ విఫలమవడం ప్రారంభించింది. స్పేస్ స్టేషన్‌కు సమీపిస్తుండగానే ఐదు థ్రస్టర్లు పనిచేయడం ఆగిపోయాయి. దీనికితోడు హీలియం లీకేజీ మరింత భయపెట్టింది. అయితే, అదృష్ట వశాత్తూ డాకింగ్ సురక్షితంగా పూర్తవడంతో వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగలిగారు" అని ఈ నివేదికలో వెల్లడించారు. భద్రతాపరమైన ప్రొటోకాల్స్‌ను పక్కనబెట్టి ప్రయోగాన్ని అనుకున్న షెడ్యూల్‌కు చేపట్టేలా నాసా మేనేజర్లపై ఒత్తిడి తెచ్చినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ మిషన్‌ను టైప్-ఏ వైఫల్యంగా ధ్రువీకరించడంతో వ్యోమగాముల ప్రాణాలను పణంగా పెట్టి ప్రయోగం చేపట్టామని నాసా అంగీకరించినట్లయ్యింది.

**ఏంటీ టైప్-ఏ ప్రమాదం..?**

ఈ మిషన్‌ను నాసా 'టైప్-ఏ' ప్రమాదంగా ప్రకటించడం ఏరోస్పేస్ ఇండస్ట్రీని షాక్‌కు గురిచేసింది. సాధారణంగా అత్యంత విపత్కర యాక్సిడెంట్లకు దీన్ని పేర్కొంటారు. 2003లో జరిగిన కొలంబియా షటిల్ డిజాస్టర్‌ను 'టైప్-ఏ' ప్రమాదంగా పిలుస్తారు. ఆ ప్రమాదంలోనే భారత అమెరికన్ వ్యోమగామి కల్పనా చావ్లా సహా మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు కూడా ఇంజినీర్ల ఆందోళనలను పట్టించుకోకుండా మిషన్‌ను ప్రయోగించడంతో ఆ విషాదం చోటుచేసుకుంది. గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ప్రణాళిక ప్రకారం వీరు 8 రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. అనంతరం వీరిని తీసుకొచ్చేందుకు బోయింగ్ అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు తొమ్మిది నెలల తర్వాత 2025 మార్చిలో వీరిద్దరూ సురక్షితంగా భూమిని చేరుకున్నారు.

## ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బతీస్తున్నారని భాజపా ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ మండిపడ్డారు. ప్రపంచ వేదికపై భారత్‌కు అపఖ్యాతిని తెచ్చేందుకే కాంగ్రెస్ ఈ కుట్రపూరిత చర్యలకు పాల్పడిందన్నారు. విదేశీ అతిథుల ముందు అర్ధనగ్నంగా నిరసన చేపట్టడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఈ ఏడాదిలోనే భూ అయస్కాంతాల ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

సామర్థ్యం పెంచడంపై ప్రత్యేకంగా దృష్టిసారించాం. 24 సంక్లిష్ట ఖనిజాలపై దిగుమతి సుంకం మినహాయించాం. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల్లో రేర్ ఎర్త్ కారిడార్లు అభివృద్ధి చేసేందుకు రూ.7,280 కోట్ల ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం ప్రారంభించాం' అని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## మంత్రివర్గ ఉపసంఘం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

భవనాల నిర్మాణం, శాఖల వారీగా ఉద్యోగుల మేరకు వర్క్‌స్పేస్ కేటాయింపులు తదితర అంశాలపై చర్చించారు. తొలుత 31.71 లక్షల చదరపు అడుగుల వర్క్‌స్పేస్ అంచనా వేశామని, దీనిపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ మీడియాకు తెలిపారు. శాఖల వారీగా ఉద్యోగుల వివరాలపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరినట్లు

## బిజెపి జనతా వారధి ఉత్తరాంధ్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు PVN మాధవ్

(మొదటి పేజీ తరువాయి)

వారధి జనతా వారధి కార్యక్రమం కన్వీనర్ పొలిమేర శ్రీనివాసరావు, జీ దామోదర్ యాదవ్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## 'సర్' విధుల్లో జ్యుడిషియల్ అధికారులు సుప్రీం అసాధారణ నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

జ్యుడిషియల్ అధికారులను నియమించాలని హైకోర్టుకు ఆదేశించింది. ఎస్ఐఆర్ దరఖాస్తులపై వచ్చే అభ్యంతరాలను ఈ అధికారులు పరిశీలిస్తారని స్పష్టం చేసింది. రాష్ట్రంలో కొనసాగుతున్న 'సర్' ప్రక్రియ పరిశీలనకు గ్రేడ్ ఏ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరును ప్రస్తావిస్తూ.. "రెండు రాజ్యాంగబద్ధ విభాగాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతుండటం దురదృష్టకర పరిణామం. ఇది వ్యవస్థల మధ్య అపనమ్మకాన్ని రుజువు చేస్తోంది. అభ్యంతరాల స్వీకరణ దశలో ఈ ప్రక్రియ ఆగిపోయింది" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే 'సర్' ప్రక్రియ కోసం జ్యుడిషియల్ అధికారులతోపాటు మాజీ న్యాయమూర్తుల సాయం తీసుకోవాలని, సంబంధిత అధికారులను నియమించుకోవాలంటూ కలకత్తా హైకోర్టుకు ఆదేశాలు జారీ చేసింది.

## గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలపై ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు జరగనున్నాయని తెలిపారు. ఈ పుష్కరాల్లో నది పవిత్రతను కాపాడటం సహా కాలుష్యాన్ని నియంత్రించేలా ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని అన్నారు. డ్రెయిన్లతో పాటు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం వల్ల నదికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. భక్తుల రద్దీ పెరిగే అంచనాతో స్నాన ఘట్టాల సంఖ్యను పెంచామని వివరించారు. వివిధ శాఖల సమన్వయంతో నది కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి సూచనలను కూడా పాటిస్తామని తెలిపారు. గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కొన్ని చోట్ల జంతు కళేబరాలు, పౌల్ట్రీ వ్యర్థాలను నీటి వనరుల్లో కలిపేస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిమ్మల రామానాయుడు అభిప్రాయపడ్డారు.

# భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎపీలో క్వాంటమ్ – ఏఐ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదర్చుకుంది సర్కార్. ఏపీని క్వాంటమ్ – ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ – క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ – క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. క్వాంటమ్, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదర్చుకుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటమ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ.ఏఐ – క్వాంటమ్ డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

# విమానాశ్రయం అటా.. ఇటా



**పాయకరావుపేట, విశాఖసమాచారం:** పాయకరావుపేట, రాజమహేంద్రవరం, విశాఖపట్నం నగరాల నడుమ కొత్త విమానాశ్రయం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక అంశం అనకాపల్లి–కాకినాడ జిల్లాల మధ్య దోబూచులాడుతోంది. గతంలో కాకినాడ జిల్లాలోని అన్నవరం, తుని మధ్యలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. ఇందుకు భూములిచ్చే ప్రసక్తే లేదని అప్పట్లో రైతులు తేల్చిచెప్పారు. దానికితోడు అక్కడ సాంకేతికపరమైన ఇబ్బందులు రావడంతో అప్పట్లోనే పాయకరావుపేట, నక్కపల్లి మధ్య ఉన్న గోపాలపట్నం ఆవ పరిసర ప్రాంతాల్లో నిర్మిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. కానీ కాలక్రమంలో ఆ ప్రతిపాదనా తెరమరుగైంది. తాజాగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 9 విమానాశ్రయాలు నిర్మించాలని భావిస్తోంది. దీనిలో భాగంగా తుని, అన్నవరం మధ్య విమానాశ్రయం నిర్మించేందుకు అవసరమైన సవివర ప్రణాళిక నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ స్పష్టం చేసింది. కాకినాడ, ఉప్పాడ ప్రాంతాల మధ్య రూ.వేల కోట్లతో పలు పరిశ్రమలు కొలువుదీరనున్నాయి. వీటికి సమీపంగా నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పరిశ్రమ, ఆర్సెలార్ మిత్తల్ ఉక్కుపరిశ్రమ, పాయకరావుపేట మండల పరిధిలో జాతీయ థర్మల్ విద్యుత్తు సంస్థ (ఎన్‌టీపీసీ) ప్లాంట్ నిర్మితం కానున్నాయి. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లాలో విమానాశ్రయం నిర్మిస్తే పారిశ్రామికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. తునికి రెండువైపులా దాదాపు 100 కి.మీ.దూరంలోని రాజమహేంద్రవరం, విశాఖలో విమానాశ్రయాలు అందుబాటులో ఉన్నాయి. అయితే తుని దగ్గర భూములు విమానాశ్రయం ఏర్పాటుకు అనుకూలంగా లేవనే ఉద్దేశంతో అప్పట్లో నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. అందువల్ల ఈ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాకపోతే సమీప ప్రత్యామ్నాయం పాయకరావుపేటే కావడంతో ఈ ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకునే అవకాశముందంటున్నారు.

# పేదలకూ 'ప్రైవేటు' చదువులు

**సింధియా, విశాఖసమాచారం:** సింధియా, గోపాలపట్నం : పేద వర్గాల పిల్లలు సైతం ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునేందుకు వీలుగా 25 శాతం సీట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయిదేళ్లు నిండిన పిల్లలకు ఒకటో తరగతిలో ప్రవేశించడానికి విద్యాహక్కు చట్టం–2009ను అనుసరించి 2026–27 విద్యాసంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. వారి నివాస సమీప ప్రాంతంలో ఉన్న ఏ ప్రైవేట్ పాఠశాలనైనా ఎంచుకునే అవకాశం కల్పించారు. లాటరీ ప్రాతిపదికన ఎంపికలు నిర్వహిస్తారు.

**అర్హతలు**

పేద విద్యార్థులు సీబీఎస్ఈ/ఐసీఎస్ఈ/ఐబీ పాఠశాలల్లో ప్రవేశానికి 2.04.2020 నుంచి 31.03.2021, స్టేట్ సిలబస్ పాఠశాలకు 2.06.2020 నుంచి 31.05.2021 మధ్య జన్మించి ఉండాలి.

**దరఖాస్తు గడువు..**

అర్హులైన వారంతా ఫిబ్రవరి 20 నుంచి మార్చి 10 వరకు 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సీఎస్ఇ.ఏపీ.జీవోవి.ఇన్' వెబ్‌సైట్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. సమీపంలో ఉన్న సచివాలయం, ఇంటర్నెట్ సెంటర్, ఎంఈవో కార్యాలయం, మీ–సేవా కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు.

చిరునామా ధ్రువీకరణకు ఆధార్, ఓటరు ఐడీ, రేషన్‌కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, విద్యుత్తు బిల్లు, డ్రైవింగ్ లైసెన్సుల్లో ఏదైనా సరిపోతాయి. వయసు నిర్ధారణకు పుట్టిన తేదీ ధ్రువపత్రం అవసరం. ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చినపుడు లాటరీ విధానంలో ఎంపికలు జరుగుతాయని గోపాలపట్నం మండల విద్యాశాఖాధికారి దివాకర్ తెలిపారు

**25 శాతంలో కేటాయింపులు ఇలా..**

| | |
|---|---|
| నిర్ధారిత అనాథ, హెచ్ఐవీ బాధిత, దివ్యాంగులకు: 5 | |
| షెడ్యూల్ కులాల వారికి: 10 | షెడ్యూల్ తెగల వారికి: 4 |
| బలహీన వర్గాలకు: 6 | |

# తపాలాలో ఆన్‌లైన్ బుకింగ్

**నర్సీపట్నం, విశాఖసమాచారం:** నర్సీపట్నం, ఆన్‌లైన్ ట్రేడింగ్ ట్రెండ్‌గా మారింది. పాల ప్యాకెట్, కూరగాయలు మొదలు ఇంట్లోకి ఏది కావాలన్నా ఆన్‌లైన్‌లో బుక్ చేసే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ ట్రెండ్‌ను అందిపుచ్చుకుని ప్రభుత్వ సంస్థలు ఈ తరహా సేవలు అందిస్తున్నాయి. ఇప్పటికే ఆర్టీసీ పార్సిల్ సేవలను అందిస్తోంది. తాజాగా తపాలా శాఖ ఆన్‌లైన్ బాట పట్టింది. 'బుక్ నౌ.. పే లేటర్' విధానంలో ఇంటి ముంగిట్లోనే సేవలు అందించేందుకు ముందుకొచ్చింది. జిల్లాలో నర్సీపట్నం, అనకాపల్లిలో తపాలా శాఖ ప్రధాన కార్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో పార్సిల్ సేవలు అందించేందుకు ప్రత్యేక యూనిట్లు ఏర్పాటయ్యాయి. నర్సీపట్నం హెడ్ పోస్టాఫీసు పరిధిలో 21 సబ్ కార్యాలయాలు, 500 పైగా బ్రాంచిలు పనిచేస్తున్నాయి. ఇప్పుడు డాక్ సేవ యాప్‌ను సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని ఇంటి వద్దే పార్సిల్ సేవలు పొందవచ్చు. మనకు కావాల్సిన చిరునామాకు పార్సిళ్లను పంపవచ్చు. 'బుక్ నౌ.. పే లేటర్' పద్ధతిలో ముందుగా బుక్ చేసుకుని తర్వాత చెల్లింపులు చేయవచ్చు. పార్సిల్ బరువు కేజీ ఉంటే రూ. 60 చెల్లిస్తే సరిపోతుంది. దూరాన్ని బట్టి చెల్లించాల్సిన మొత్తం పెరుగుతుంది. చిరు వ్యాపారులు, చేతి వృత్తుల వారు తమ ఉత్పత్తులపై సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటున్నారు. ఇందుకు సొంత యాప్‌లు, అంతర్జాలాన్ని వేదిక చేసుకుంటున్నారు. ఇలాంటి వారందరికీ తపాలా శాఖ ప్లాట్‌ఫాం కానుంది. గృహోపకరణాలు, వివిధ రకాల వస్తువులు, నిత్యావసరాలు తదితర వాటిని మనకు కావాల్సిన ప్రాంతానికి చేరవేస్తోంది. డాక్ సేవ యాప్‌లో బుక్ చేయగానే తపాలా సిబ్బంది ఇంటికి వచ్చి పార్సిళ్లను తీసుకువెళ్తారు. ఈ సేవలు పొందేందుకు ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరి. వ్యక్తిగత, వినియోగదారుని చిరునామా, సరకు వివరాలు పక్కాగా పొందుపరచాలి. సెల్‌ఫోన్ నంబరు అందుబాటులో ఉంచాలి. బుకింగ్ అయిన వెంటనే ట్రాకింగ్ ఐడీ వస్తుందని నర్సీపట్నం తపాలా కార్యాలయం పోస్టుమాస్టర్ హరీష్‌కుమార్ చెప్పారు. పార్సిళ్లు గమ్యస్థానం చేరే వరకు బాధ్యత వహించి ఎటువంటి అవరోధాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్యనే అధిక రోడ్డు ప్రమాదాలు

**అనకాపల్లి, విశాఖసమాచారం:** అనకాపల్లి జిల్లాలోని రహదారులు రక్తమోడుతున్నాయి. అధిక వేగం.. వ్యతిరేక మార్గాల్లో ప్రయాణించడంతోపాటు మద్యం మత్తులో వాహనాలు నడపడం అధిక శాతం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. జిల్లాలో ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్య ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత ఏడాది కాలంలో ప్రమాద గణాంకాలను పరిశీలిస్తే మూడోవంతు ఈ సమయాల్లోనే జరిగినట్లు తేటతెల్లమవుతోంది. ఈ ఘడియల్లో పోలీసులు, వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలు కొంతవరకైనా అరికట్టి విలువైన ప్రాణాలు కాపాడే అవకాశం ఉంది.

**త్వరగా చేరుకోవాలని..:** జిల్లాలో పరవాడ, అచ్యుతాపురం, రాంబిల్లి, నక్కపల్లిలో పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. వీటిలో పనిచేసే వేలాదిమంది రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో రాకపోకలు సాగిస్తారు. ఉదయం విధులకు ఆలస్యమై పోతోందనే అధికవేగంతో.. సాయంత్రం త్వరగా ఇంటికి చేరుకోవాలనే ఆరాటంతో అధిక వేగంతో ప్రయాణాలు సాగించడంతోనే ప్రమాదాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పరిశ్రమలకు వెళ్లే భారీ వాహనాలు సైతం నిత్యం తిరుగుతాయి. దీంతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో క్వారీ లారీలు బండరాళ్లతో రాంబిల్లిలో ప్రత్యామ్నాయ నావికా స్థావరానికి వెళ్తాయి. అనకాపల్లి నుంచి నక్కపల్లి శివారు వరకు జాతీయ రహదారి ఇరుకుగా ఉండటం, వాహనాల తాకిడి అధికంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు



సంభవిస్తున్నాయి. సాయంత్రం 6 నుంచి రాత్రి 9 మధ్య కొందరు మద్యం తాగి ఆ మత్తులో నడపడంతో వాహనాలు అదుపుతప్పి నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

**ప్రమాదాల నివారణకు చర్యలు**

జాతీయ రహదారిలో ప్రమాదకర కూడళ్లు, సూచికలు, బ్లింకర్లు, లైట్లు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారి అధికారులకు లేఖలు రాశాం. గతంలో పోల్చితే ప్రమాదాల తీవ్రత స్వల్పంగా తగ్గింది. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న సమయాలను గుర్తించాం. ఆయా సమయాల్లో కీలక కూడళ్లలో అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ఆదేశాలిచ్చాం. జిల్లా పరిధిలో నాలుగు వరసల జాతీయ రహదారి ఉండటం, పరిశ్రమలకు రాకపోకలు చేసే వాహనాల రద్దీ అధికంగా ఉండటం, ద్విచక్ర వాహనదారులు అధికవేగంతో ప్రయాణాలు చేయడమూ ప్రమాదాలకు కారణమవుతోంది

# మార్చిలో విద్యాలక్ష్మి, కల్యాణ లక్ష్మి పథకాల అమలు



**సాగర్‌నగర్, విశాఖసమాచారం:** నక్కపల్లి, పొదుపు సంఘాల మహిళలకు కూటమి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. వ్యక్తిగత అవసరాల నిమిత్తం స్వల్ప వడ్డీకే రుణాలిచ్చేలా మూడు నెలల క్రితం ప్రకటించిన ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కల్యాణ లక్ష్మి పథకాలను ఈ మార్చి నుంచి అమలు చేసేందుకు నిర్ణయించింది. దీని ద్వారా జిల్లాలో లక్షలాది మంది మహిళలకు ఆర్థిక తోడు కలగనుంది. డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా స్త్రీ సాధికారికత చాటిచెప్పిన సీఎం చంద్రబాబునాయుడు తర్వాత కాలంలో అనుసంధానంగా అనేక పథకాలు అమలుచేసి తోడుగా నిలిచారు. తాజాగా ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కల్యాణ లక్ష్మి పథకాలు అమలు చేయాలని నిర్ణయించారు. వీటిని ప్రపంచ మహిళా దినోత్సవమైన మార్చి ఎనిమిది నుంచి అమలులోకి తేనున్నారు. ఇదే సమయానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటై 25 ఏళ్లు కావస్తుండటం విశేషం. దీని పరిధిలోని స్త్రీ నిధి బ్యాంకు ద్వారానే ఈ రుణాలు ఇవ్వనున్నారు. జిల్లాలోని డ్వాక్రా సభ్యులు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. కొందరు మహిళలు బాగా ఆర్థికంగా వెనుకబడి ఉండటంతో వీరికి కుటుంబ వ్యక్తిగత అవసరాలు నిమిత్తం ప్రైవేటు రుణాలను అధిక వడ్డీలకు తీసుకుంటున్నారు. ఇది భారంగా మారింది. ఇక స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణంపై దాదాపు రూపాయి వడ్డీ ఉంటుంది. దీంతో కేవలం పావలా వడ్డీకే విద్య, కల్యాణ లక్ష్మీ పథకాల ద్వారా గరిష్ఠంగా రూ. లక్ష రుణం ఇవ్వనున్నారు. దీన్ని తీర్చడానికి నాలుగేళ్ల కాల పరిమితి ఇవ్వనున్నారు.

**రుణాలు పొందేది ఇలా...**

సభ్యురాలి కుటుంబంలో ఇద్దరు పిల్లలు పాఠశాల/కళాశాలల్లో చదివితే వారి చదువు నిమిత్తం నగదు అవసరమైతే రూ. 10 వేల నుంచి రూ. లక్ష వరకు ఇవ్వనున్నారు. ఇందుకోసం సంబంధిత పాఠశాల/కళాశాలలో చేర్పించిన ప్రవేశ పత్రం, ఫీజు వివరాల రసీదు చూపించాలి.

కుటుంబంలో వివాహం చేయాల్సిన కుమార్తె ఉంటే పెళ్లి ఖర్చుల నిమిత్తం ఇదే తరహాలో గరిష్ఠంగా రూ. లక్ష వరకు రుణం ఇస్తారు. దీనికి పెళ్లి శుభలేఖ, వివాహ ఖర్చు అంచనా వివరాలను సమర్పించాలి. దీన్ని పరిశీలించిన అధికారులు అర్హత ఉంటే రెండు రోజుల్లోనే వారి ఖాతాలకు కేటాయించిన రుణ నగదు జమచేస్తారు. బీ సభ్యురాలు సంఘంలో చేరి కనీసం ఆరునెలలై ఉండాలి. బ్యాంకు, స్త్రీనిధి, ఉన్నతి ద్వారా రుణాలు తీసుకుని ఉన్నా, వాటిని సక్రమంగా చెల్లిస్తూ ఉంటేనే అర్హత పొందుతారు. రుణగ్రహీత ప్రమాదవశాత్తు మరణిస్తే రుణం మొత్తం మాఫీ అవుతుంది.

**సద్వినియోగం చేసుకోవాలి**

వ్యక్తిగత రుణాలను తక్కువ వడ్డీకి ఇవ్వడం అనేది చాలా మంచినిర్ణయం. వేలాదిమందికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి మార్గదర్శకాలు రావాల్సి ఉంది. దీనికి సంబంధించి విధివిధానాలను ఉన్నతాధికారులు వెల్లడిస్తారు. లబ్ధిపొందే వారంతా రుణాలు సద్వినియోగం చేసుకోవాలి.

# ఘనంగా మిలన్-2026, సిటీ పరేడ్ కార్యక్రమాలు



**అనకాపల్లి, విశాఖసమాచారం:** వన్‌టౌన్–అంతర్జాతీయ యుద్ధనౌకల పండుగ విశాఖ తీరంలో అద్భుతంగా జరిగింది. భారత నౌకాదళం నిర్వహించిన అంతర్జాతీయ నౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్), మిలన్–2026, ఇండియన్ ఓషన్ నేషన్స్ సింపోజియంల సందర్భంగా గురువారం సాయంత్రం నిర్వహించిన అంతర్జాతీయ సిటీ పరేడ్ రెండున్నర గంటలపాటు వీక్షకులను ఆకట్టుకుంది. అంతకుముందు గగనతలంలో, తీరంలో నిర్వహించిన నావికాదళ విన్యాసాలు అబ్బురపరిచాయి. 74 దేశాలు ఈ ఉత్సవంలో భాగస్వామ్యం అయినట్లు భారత నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరై విన్యాసాలు తిలకించడం తోపాటు, నౌకా దళాలు కవాతు, గౌరవ వందనం అందుకున్నారు. విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో గురువారం సాయంత్రం జాతీయ గీతం ఆలాపనతో మిలన్ ప్రారంభమైంది. జాతీయ గీతానికి లయబద్ధంగా నౌకాదళ బ్యాండ్, చేతక్ హెలికాప్టర్లు జాతీయ జెండాలతో తీరంలో మోహరింపు ఆకట్టుకున్నాయి.

అలరించిన నేవీ విన్యాసాలు: నేవీ ఆపరేషన్ డెమోలో గగనతలంలో 60కిపైగా నౌకాదళ హెలికాప్టర్లు, విమానాలు రకరకాల విన్యాసాలు చేశాయి. తీరంలో ఒడ్డున శరత్ పేరుతో ప్రసిద్ధి చెందిన నాలుగు యుద్ధట్యాంకులు శత్రుమూకలపై ఎలా దాడి చేస్తాయో ప్రదర్శించాయి. కమాండర్ అవినాష్ బాండా ఆధ్వర్యంలో వజ్రాకృతిలో నాలుగు హెలికాప్టర్లు చక్కర్లు కొడుతూ చేసిన విన్యాసాలు కట్టిపడేశాయి.

కనుల పండువగా పరేడ్: సిటీ పరేడ్‌లో భాగంగా సీ క్యాడెట్ కోర్ (ఎస్‌సీసీ) బాలికల బృందం చేసిన నృత్యం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. 8 దేశాల నేవీ బ్యాండ్లు, 45కు పైగా బృందాలతో అంతర్జాతీయ సిటీ పరేడ్ సాగింది. కోరుకొండ సైనిక్ స్కూల్, నేవీ, ఎన్‌సీసీ, ఎస్‌సీసీ బృందాలు కవాతు చేశాయి. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఫ్రాన్స్, ఇండోనేషియా, ఇరాన్, రష్యా, షీషెల్స్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, థాయ్‌లాండ్, వియత్నాం, తదితర దేశాల నేవీ బృందాలు ఈ పరేడ్‌లో పాల్గొన్నాయి. శ్రీలంక నేవీ బ్యాండ్ 'సారే జహాసే అచ్చా' గీతాన్ని ఆలపించడం విశేషం. కూచిపూడి, థింసా, గరగలు, కోలాటం, తప్పెటగుళ్లు, పులివేషాలు, డోలు కళాకారులు, అమ్మోరు భక్త తాండవం, వీరశైవ భక్త సంప్రదాయం, జానపద పురాణ ఘట్టాల గ్రామీణ కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎన్‌సీసీ విద్యార్థులు చేసిన శక్తి నృత్యం అబ్బురపరిచింది. పర్యాటకశాఖ, ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖల శకటాలు ప్రదర్శించారు. వందేమాతరం గీతానికి 150ఏళ్లు సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఏర్పాటు చేసిన శకటం ఆకట్టుకుంది. కంటిన్యుటీ డ్రిల్ పేరుతో జవాన్లు తుపాకులతో చిమ్మచీకటిలో చేసిన సాహస ప్రదర్శనతో పరేడ్ ముగిసింది. అనంతరం సముద్రంలోని యుద్ధనౌకల నుంచి లేజర్‌షో, డ్రోన్లతో ఆకాశంలో ఆకృతులు, బాణసంచా వెలుగులు ఆకట్టుకున్నాయి.

కొన్ని నెలలుగా ప్రణాళిక: గత కొన్ని నెలల నుంచి నేవీ, జిల్లా యంత్రాంగం అంతర్జాతీయ సిటీ పరేడ్ నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు చేశాయి. సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుక తిన్నెలపై 40 వేదికలను ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి 150 వరకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. తూర్పు నౌకాదళ అధిపతి సంజయ్ భల్లా గురువారం సాయంత్రం 4.30గంటలకు, ముఖ్యఅతిథి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి 5గంటలకు వేదిక వద్దకు చేరుకున్నారు. జాతీయ గీతాలాపనతో మిలన్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, మేయరు పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్, జేసీ విద్యాధరి తదితర అధికారులతో పాటు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే బీచ్‌కు అటు, ఇటుగా 40 కంపార్టుమెంట్లు ఏర్పాటు చేశారు. సాయంత్రం 4గంటలకు ఆయా వేదికలు జనాలతో నిండాయి.

కోస్టల్ బ్యాటరీ నుంచి పార్కు హోటలు వరకు ప్రధాన రహదారిలో వాహనాలు, సాధారణ ప్రజల రాకపోకలను మధ్యాహ్నం నుంచి పూర్తిగా నిషేధించారు. నౌకా దళాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, వారి సన్నిహితులతో పాటు సివిలియన్స్, ముఖ్యుల కోసం ఆర్కేబీచ్‌లో ఏర్పాటు చేసిన దాదాపు 38 ఎన్‌క్లోజర్లు సాయంత్రం 4గంటలకే నిండిపోయాయి.

# రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మినీ గ్రంథాలయం



**చోడవరం, విశాఖసమాచారం:** చోడవరం, రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళితే మొత్తం పనంతా పూర్తవడానికి సాధారణంగా మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది. క్రయవిక్రయాల నిమిత్తం వచ్చిన వారంతా ఫోన్ చూసుకుంటూనో.. పక్కనున్న వారితో మాట్లాడుతూనే సమయం గడిపేస్తుంటారు. చోడవరం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే మాత్రం సమయం ఎలా గడిచిపోతుందో తెలియదు. ఎందుకంటే ఇక్కడ విజ్ఞాన సంపదను పెంపొందించుకునేలా ఓ గ్రంథాలయం కనిపిస్తుంది.

చోడవరం నడిబొడ్డున రిజిస్ట్రారు కార్యాలయం ఉంది. ఇక్కడ నిత్యం వివిధ పనుల కోసం వచ్చేవారితో సందడిగా ఉంటుంది. వచ్చినవారికి ఇబ్బంది కలగకుండా ఎదురుచూడటానికి ఇప్పటికే సిమెంటు బల్లలను ఏర్పాటు చేయించారు. వచ్చిన పని పూర్తయ్యేవరకు ఖాళీగా కూర్చోకుండా పుస్తకాలతో కాలక్షేపం చేయడానికి ఓ మినీ గ్రంథాలయాన్ని సబ్‌రిజిస్ట్రార్ గీతాలక్ష్మి ఏర్పాటు చేయించారు. విజ్ఞానం, వినోదం, పఠనాసక్తి కలిగిన రకరకాల పుస్తకాలతో పాటు కథలు, నవలలు వంటి పుస్తకాలను ఇక్కడ పొందుపరిచారు. కార్యాలయానికి వచ్చినవారంతా వీటిని సద్వినియోగం చేసుకుంటున్నారు.

**ఖాళీగా ఉండకూడదని..:** సమయం చాలా విలువైనది. దాన్ని వృథా చేయకూడదు. ముఖ్యంగా మా కార్యాలయాలకు వచ్చే వారంతా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆవరణలోనే గడపాల్సిన పరిస్థితి ఉంది. ఇలాంటి వారి కోసం మినీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశాం. అందరూ మినీ గ్రంథాలయంలోని పుస్తకాలు తీసుకొని ప్రశాంతంగా చదువుకునేందుకు రేకుల షెడ్డు ఉంది. దాదాపు 100 పుస్తకాలు అందుబాటులో ఉంచాం.

# సైన్స్ సమగ్ర మహోత్సవం పేరిట ప్రత్యేక కార్యక్రమం

**అక్కిరెడ్డిపాలెం, విశాఖసమాచారం:** బాలల మేధో వికాసానికి ప్రభుత్వం, వివిధ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు వారి ఆలోచనల విస్తృతికి మరింత ఊతమిస్తున్నాయి. విద్యార్థుల్లో ప్రయోగాత్మక, వినోదాత్మక అభ్యసనం ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'సైన్స్ సమగ్ర మహోత్సవం' పేరిట ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ సిటీ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించనుంది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించారు.

**నిబంధనలివీ..**

విద్యార్థులు వినూత్నంగా, సొంతంగా ఆలోచిస్తూ ప్రాజెక్టు నమూనాలు తయారు చేయాలి. న్యాయనిర్ణేతలు వాటికి మార్కులు కేటాయిస్తారు. సొంత ఆలోచన, సృజనాత్మకతకు 25 మార్కులు, స్పష్టమైన శాస్త్రీయ ఆలోచనకు 25, నిజజీవిత అన్వయానికి 20, వివరణ, బృంద పనికి 20, ప్రాజెక్టు తయారీకి ఉపయోగించే వస్తువులకు (వ్యర్థ లేదా పర్యావరణహిత) 10 మార్కులు కేటాయించారు. పాఠశాలల స్థాయిలో ఎంపిక చేసిన నమూనాలను ఈ నెల 24, 25 తేదీల్లో మండల స్థాయిలో ప్రదర్శిస్తారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన న్యాయనిర్ణేతల బృందం ఈ ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తారు.ప్రతి పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న అర్హులు. గరిష్ఠంగా ముగ్గురు చొప్పున ఒక జట్టు ఉండాలి. ఇలా ఒక్కో పాఠశాల నుంచి గరిష్ఠంగా పది జట్ల వరకు పాల్గొనొచ్చు. తొలుత పాఠశాల స్థాయిలో విద్యార్థి జట్లు ఈ నెల 22 వరకు లీప్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. 23న పాఠశాలలో శాస్త్రీయ నమూనాలు ప్రదర్శించాలి. ఇందులో విజేత జట్టు నమూనాను ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలోని న్యాయనిర్ణేతల కమిటీ ఎంపిక చేసి 3 లేదా 4 నిమిషాల వీడియో, ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. మండల స్థాయిలో విజయం సాధించిన నమూనాలను జిల్లా స్థాయిలో ఈ నెల 26న రెండు చొప్పున ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపుతారు. ఇలా 26 జిల్లాల నుంచి 52 నమూనాలు రాష్ట్రస్థాయికి చేరతాయి. వాటిలో జిల్లాకు ఒకటి చొప్పున 26 నమూనాలు ఎంపిక చేస్తారు. ఈ నెల 28న విజేతలకు ముఖ్యమంత్రి లేదా మంత్రుల చేతుల మీదుగా జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందిస్తారు. ఈ మొత్తం ప్రక్రియలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ధ్రువపత్రం ఆన్‌లైన్‌లో అందుతుంది. ఒకేరోజు ఇంత మంది శాస్త్రీయ నమూనాల ప్రదర్శనను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేసి అందులో పాల్గొన్నవారికి, విజేతలకు ధ్రువపత్రాలు అందజేస్తారు.

# 48 గంటల్లో జాబ్ కార్డు

**విశాఖపట్నం, విశాఖసమాచారం:** కవిటి గ్రామీణం : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ పథకంలో పలు మార్పులు చేర్పులు చేసింది. పథకం పేరును వికసిత్ భారత్– గ్యారెంటీ ఫర్ గ్రామీణ్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(వీబీ జీరామ్‌జీ)గా మారుస్తూ పని దినాలను 125 రోజులకు పెంచింది. ఇకపై సమయానికి వేతన చెల్లింపులు చేసేలా, ఆలస్యానికి పరిహారం అందించేలా భరోసానిస్తూ పథకాన్ని రూపొందించింది. కొత్తగా జాబ్ కార్డు కావాలనుకునే వారికి జారీ సులభతరం చేసింది. దరఖాస్తు చేసిన 48 గంటల్లోనే జారీ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీని అమల్లోకి తెచ్చింది.రెండు మూడు చోట్ల పేర్లు నమోదు చేసుకోవడం, ఒకరి బదులు మరొకరు పనులు చేయడం, పనులకు రాని వారి పేర్లపై మస్తర్లు వేయడం వంటి అక్రమాలకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోనున్నారు.

ఆధార్ కార్డుతో నేరుగా ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడిని సంప్రదిస్తే ఈ–కేవైసీ పూర్తి చేసి దరఖాస్తు చేస్తారు. ఉన్నతాధికారులు పరిశీలించి కార్డును జారీ చేస్తారు

విశాఖ సమాచారమ్
శనివారం 21-2-2026

## రానున్నది..

## కృత్రిమ మేధో యుగం

దక్షిణార్ధ గోళంలోని ప్రపంచ దేశాల్లోనే తొలిసారి నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి ఏఐ సదస్సు ఢిల్లీలో జరగడం భారత్‌కి తలమానికం. 100 దేశాల ప్రతి నిధులు, వందలాది మంది పారిశ్రామిక దిగ్గజాలు, దేశాధి నేతలు పాల్గొంటున్న ఈ సదస్సు కృత్రిమ మేధపై కూలంకషంగా చర్చలు జరుపుతుంది. ఐదురోజుల చర్చల అనంతరం ముగింపు రోజు వివిధ దేశాల అంగీకారంతో భవిష్యత్ దారుల్ని స్పష్టపరిచే అధికారిక ప్రకటన వెలువరిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా, అన్ని రంగాల్ని ప్రభావితం చేసే శక్తి కృత్రిమ మేధకు ఉంది. అదీ జెట్ స్పీడ్‌లో.. ఆ ప్రభావానికి తగినట్టు వ్యక్తులూ, సమాజమూ తయారు కావాలి. రానున్న మార్పుల్ని పసిగట్టి అవకాశాల్ని ఒడిసిపట్టాలి.. లేదంటే ఇంతవరకూ బలమైనవిగా భావించబడుతున్న దేశాలు బలహీనమౌతాయి. సరిగ్గా వినియోగించుకోగలవి బలం పుంజుకుంటాయి. ఈ మార్పుల్ని ముందే ఊహిస్తూ అమెరికా, చైనా దేశాలు కృత్రిమ మేధ పరిశోధనలపై అధికంగా ఖర్చు పెడుతున్నాయి.. ఫలితంగా చాట్ జీపీటీ, డీప్ సీక్ లాం టివి జనంలోకి వచ్చాయి.. మన దేశం కూడా ఈ అంశంపై దృష్టి పెట్టినా, బలోపేతం కావడానికి సమయం పడుతుంది. కారణం సంస్థాగత లోపాలు.. ముఖ్యంగా నిధులు, నాణ్యమైన, చవకైన ఉన్నత విద్య అందుబాటులో వెనకంజ. మౌలికంగా అవసరమయ్యే డేటా సెంటర్‌లు, బహుళజాతి పెద్ద సంస్థలు భారత్‌లో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినా.. దేశ ఖజానా నింపే పరిస్థితి, ప్రజల సౌకర్యాలు, ఉపాధి పెరిగే పరిస్థితి వస్తేనే ఫలితం. అందుకు విధానాలు ఏర్పరుచుకోవాలి. దేశం కేవలం ఏఐ వినియోగ మార్కెట్‌గా మిగిలిపోకుండా సేవలందించే, ప్రయోజనం పొందే శక్తిగా మారాలి.. వ్యవసాయ, వైద్య, రక్షణ, పాలన తదితర రంగాల్లో ముద్ర వేయగల ఈ సాంకేతికత ప్రజా బాహుళ్యానికి, ప్రగతికి అవసరమైన రీతిలో తయారు కావాలి.. శాస్త్ర సాంకేతిక పరిశోధలకు పెద్దపీట వెయ్యడంతో బాటు ఫలాలను ప్రజల వరకూ తీసుకురావడం ప్రభుత్వ ప్రాధా న్యం కావాలి.. ఆ దిశగా అడుగులు వెయ్యగల శక్తి నవ భారతానికి ఉంది. చిత్తశుద్ధి అందుకు తోడ్పడాలి.

# మానవత్వాన్ని గెలిపించిన పసి పాప!

మరణం అనేది ఒక అనివార్య ముగింపు. కానీ, ఆ ముగింపునే ఒక అద్భుతమైన ప్రారంభంగా మార్చగల శక్తి కేవలం మానవత్వానికి మాత్రమే ఉంది. పుట్టిన పది నెలలకే నూరేళ్ల ఆయుష్షును వెదజల్లి, తాను వెళ్తూ వెళ్తూ నలుగురికి ప్రాణదానం చేసిన కేరళ చిన్నారి ఆలిన్ షెరిన్ అబ్రహం ఉదంతం.. ఈ ఆధునిక కాలంలో ఒక గొప్ప కన్నీటి కావ్యం. అంతకు మించిన ఒక సామాజిక పాఠం.

మనిషి స్వార్థంతో రగిలిపోతున్న లోకంలో, ఒక పసిపాప తన ఉనికిని చాటుకుంటూనే, మానవ సంబంధాల విలువను ప్రపంచానికి చాటి చెప్పింది. కులాల కోసం, మతాల కోసం మనం పడుతున్న పాట్లు ఎంత అశాశ్వతమైనవో.. ఒక చిన్నారి ప్రాణదానం ముందు అవి ఎంత అల్పమైనవో అర్థం చేసుకోవాలి.

విధి ఆడిన వింత నాటకం..
కేరళలోని కొల్లాం జిల్లాకు చెందిన అబ్రహం, షెరిన్ దంపతులకు ఆలిన్ పుట్టింది. ఆ చిన్నారి వయసు పది నెలలు.. అప్పుడప్పుడే పాకుతూ, అస్పష్టమైన మాటలతో ఇల్లంతా సందడి చేసే వయసు.. ఆ నవ్వులు ఆ ఇంట్లో వెలుగులు నింపాయి. కానీ, ఫిబ్రవరి 10వ తేదీన జరిగిన ఒక రోడ్డు ప్రమాదం ఆ వెలుగులను ఒక్కసారిగా ఆర్పేసింది. తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆసుపత్రి పాలైన ఆలిన్‌ను కాపాడటానికి వైద్యులు చేయని ప్రయత్నం లేదు. కానీ, విధి నిర్ణయం వేరేలా ఉంది. ఆ చిన్నారి 'బ్రెయిన్ డెడ్' అయ్యింది. పది నెలల పాటు కంటికి రెప్పలా కాపాడుకున్న బిడ్డ, ఇక తిరిగి రాదని తెలియడం తల్లిదండ్రులకు ఇంతకంటే దారుణమైన వార్త మరొకటి ఉండదు. కానీ, ఆ దంపతులు ఆ పుట్టెడు దుఃఖంలోనూ ఒక అసాధారణమైన ఆలోచన చేశారు. తమ బిడ్డ భౌతికంగా దూరమైనా, ఆమె అవయవాల ద్వారా మరొకరిలో జీవించాలని ఆకాంక్షించారు.. ఆ నిర్ణయమే ఆలిన్‌ను కేరళ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కురాలైన అవయవ దాతగా మార్చింది.

మరణం తర్వాత జీవించడం..
అవయవ దానం అనేది కేవలం ఒక వైద్య ప్రక్రియ కాదు, అది ఒక ఆధ్యాత్మిక త్యాగం.. ఒక ప్రాణం పోతుంటే, ఆ ప్రాణం వల్ల మరో నాలుగు ప్రాణాలు నిలబడటం అంటే మరణాన్ని సవాలు చేయడమే. ఆలిన్ కాలేయం కొచ్చిలోని ఒక చిన్నారికి పునర్జన్మ నిచ్చింది. ఆమె రెండు కిడ్నీలు తిరువనంతపురంలో మరొకరికి ఊపిరి పోశాయి.. ఇక ఆమె కళ్లు ఇద్దరు అంధులకు ఈ రంగుల ప్రపంచాన్ని చూసే భాగ్యాన్ని కల్పించాయి. మనం యుద్ధ వీరులు, మహాపురుషులు అమరులవుతారని అంటాం.. కానీ, పది నెలల ఆలిన్ ఏ యుద్ధం చేయలేదు, ఏ గ్రంథం రాయలేదు.. కానీ ఆమె అమరురాలైంది.





ఎందుకంటే, ఆమె గుండె చప్పుడు మరొకరిలో వినిపిస్తోంది, ఆమె చూపు మరొకరి కళ్లలో మెరుస్తోంది. ఇది భౌతిక శరీరానికి మించిన ఉనికి. మనిషి మరణించిన తర్వాత మట్టిలో కలిసిపోవడమో లేదా బూడిద కావడమో జరుగుతుంది. కానీ అవయవ దానం ద్వారా ఆ శరీరం మరో రూపంలో భూమిపైనే ఉండిపోతుంది.

కులాలు, మతాలకు అతీతమైన త్యాగం!
మన సమాజంలో కులాల పేరుతో కొట్టుకోవడం, మతాల పేరుతో విద్వేషాలు పెంచుకోవడం చూస్తుంటాం. రక్తం రంగు ఒకటే అని తెలిసినా, ప్రాణం విలువ ఒకటే అని గ్రహించినా.. మనిషి మాత్రం కులమతాల చట్రం నుంచి బయటకు రావడం లేదు.. కానీ, ఒక్కసారి ఆలోచించండి.. ఆలిన్ దానం చేసిన అవయవాలు ఏ కులం వాడికి వెళ్లాయి? అక్కడ కులం లేదు, మతం లేదు. అక్కడ ఉన్నది కేవలం 'ప్రాణం' మాత్రమే.. ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి కావాల్సింది ప్రార్థనలు మాత్రమే కాదు, ప్రాణం పోసే అవయవం. ఆ సమయంలో ఏ రోగి కూడా 'నాకు ఫలానా కులం వాడి అవయవమే కావాలి' అని అడగడు. మరణం ముందు కులం వంగిపోతుంది, మతం మౌనంగా ఉండిపోతుంది. కేవలం మానవత్వం మాత్రమే తలెత్తుకుని నిలబడుతుంది.

ఆ పాప భౌతికంగా లేకపోయినా..
ఆలిన్ షెరిన్ అబ్రహం కేరళకు చెందిన చిన్నారి మాత్రమే కాదు, ఆమె ఈ దేశపు మానవత్వానికి ప్రతినిధి. ఆమె త్యాగం మనకు ఒకటే పాఠం చెబుతోంది.. 'మనం పుట్టినప్పుడు ఏ గుర్తింపుతో పుట్టామో తెలియదు కానీ, వెళ్లేటప్పుడు మాత్రం మనిషిగా వెళ్లాలి' ఒక పసిపాప తన చిన్ని చిన్ని అవయవాలతో సమాజంలోని విద్వేషాలను కడిగేసింది.. మతం కంటే మిన్నగా, కులం కంటే ఉన్నతంగా మనిషిని ప్రేమించడం, మనిషిని బతికించడం గొప్పదని నిరూపించింది. ఆలిన్ తల్లిదండ్రుల కన్నీళ్లు ఇంకా ఆరిపోకముందే, వారు చేసిన ఈ త్యాగం లక్షలాది మందిలో స్ఫూర్తిని నింపుతోంది. మరణం తర్వాత కూడా జీవించడం ఎలాగో ఆ పసిపాప నేర్పింది. ఈ సమాజం ఆలిన్‌కు రుణపడి ఉంటుంది. ఆమె భౌతికంగా మన మధ్య లేకపోవచ్చు, కానీ ఆ నలుగురు వ్యక్తుల రూపంలో ఆమె నిత్యం సజీవమే. ఆలిన్ షెరిన్.. నువ్వు పది నెలల పసిపాపవి కాదు, ఈ లోకానికి మానవత్వాన్ని నేర్పిన మహా తల్లివి. నీ త్యాగానికి ఇదే మా అక్షర నివాళి.

**-సి.ఎల్.ఎన్.రాజు,**

# మాతృభాషలు--అంతర్జాతీయ పరిణామాలు

**(అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా)**

యునెస్కో ఫిబ్రవరి 21 ని అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంగా గుర్తించి ఆచరించటం ప్రారంభించి ఇరవైఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. 1947లో భారత్,పాకిస్థాన్ రెండు దేశాలుగా విడిపోయాక,తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) లో ఎక్కువ మంది (55%) బెంగాల్ మాట్లాడే ప్రజలు ఉన్నప్పటికీ, బెంగాలి భాషని కాకుండా, ఉర్దూని అధికారిక భాషగా ప్రకటించటాన్ని నిరసిస్తూ 1952 ఫిబ్రవరి 21న ఢాకా విశ్వవిద్యాలయపు విద్యార్థులు చేసిన నిరసనలలో అనధికారిక లెక్కల ప్రకారం దాదాపుగా పదిహేను మంది విద్యార్థులు తమ మాతృభాష కోసం ప్రాణాలు కోల్పోయారు. ఈనేపథ్యంలో , ప్రపంచవ్యాప్తంగా భాషల వైవిధ్యాన్ని, మాతృభాషల పరిరక్షణ అవసరాన్ని గుర్తిస్తూ యునెస్కో 1999లో ఈరోజును అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంగా ప్రకటించి 2000 సంవత్సరం నుండి జరుపుకోవటం మొదలైంది. సమస్త జీవజాతుల మీద మానవాళి ఆధిపత్యాన్ని ప్రదర్శించటానికి కారణం, తమ అభిప్రాయాలను, అనుభూతులను ఎక్కువ స్థాయిలో వ్యక్తీకరించటానికి ఒక భాష, తమ ఇష్టాయిష్టాలను, రాగద్వేషాలను నియంత్రించగలిగే విచక్షణ,మేధ, కలిగి ఉండటం. మానవుని అన్ని అనుభూతుల్ని వ్యక్తీకరించగలిగే పదజాలం ప్రపంచంలోని ఏ భాషకు కూడా లేదనేది నిర్వివాదాంశం. కానీ శిశుదశ నుంచి మరణదశ వరకు మనిషి తన భావాల్ని సౌకర్యవంతంగా, సౌలభ్యంగా మాతృభాషలో మాత్రమే వ్యక్తం చెయ్యగలడు. తల్లి నుండి బిడ్డకు జన్మతః సంక్రమించేది మాతృభాష. తొలిదశలో శిశువు ఆలోచనలు, ఊహలు, భావాలకు ఆలంబన మాతృభాష. ప్రాథమిక విద్య మాతృభాషలో కొనసాగిస్తేనే విద్యార్థి మేధస్సు వికసించి అభ్యసన ప్రక్రియ వేగవంతమవుతుందనేది ప్రాకృతిక వాదుల అభిప్రాయం. మాతృభాష మన వ్యక్తిత్వానికి, సంస్కృతికి, ఆలోచనా విధానానికి పునాది.మనం మొదటగా నేర్చుకునే భాష మాతృభాష. మన భావాలు, అనుభూతులు, ఆలోచనలు అత్యంత సహజంగా వ్యక్తమయ్యేది ఇదే భాషలో. ఇది మన వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది. అంతేకాకుండా సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ జానపద కథలు, పాటలు, సాహిత్యం,సామెతలు మొత్తం మాతృభాషలోనే నిలుస్తాయి. భాష నశిస్తే వాటితో పాటు సంస్కృతి కూడా నశిస్తుంది. మాతృభాష విద్యకు బలమైన పునాది.పిల్లలు తమ మాతృభాషలో చదివితే విషయాలను సులభంగా అర్థం చేసుకుంటారని పరిశోధనలు కూడా చెప్తున్నాయి. ప్రాథమిక విద్య మాతృభాషలో ఉంటే మేధస్సు అభివృద్ధి మెరుగ్గా ఉంటుంది. భాషా వైవిధ్యం అనేది ఆ భాషకు ఉండే ప్రత్యేక సొగసు. ప్రతి భాష ఒక ప్రత్యేకమైన ఆలోచనా విధానాన్ని కలిగి ఉంటుంది. ప్రపంచంలో వివిధ భాషల మధ్య వైవిధ్యం ఉండటం మానవ సమాజానికి సంపద. మాతృభాషలను కాపాడితే ఈ వైవిధ్యం నిలుస్తుంది. అంతేకాదు తరతరాలకు మన భాషను పిల్లలకు నేర్పడం ద్వారా మన భాషా వారసత్వాన్ని అందిస్తాం. లేకపోతే అది క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.
మానవ పరిణామ క్రమంలో ప్రజలు దైనందిన వ్యాపార, వ్యవహారాలన్నీ తమ స్థానిక భాషలలోనే కొనసాగించేవారు.మొదటిదశలో స్థిరనివాసం ఏర్పరుచుకుని, ఉత్పత్తి(వ్యవసాయం) ప్రారంభమయ్యేవరకు ఎలాంటి వలసలు పర్యాటకాలు లేవు. వ్యవసాయం బాగా స్థిరపడిన తర్వాత ఆదాయం, వ్యాపారం పెరిగి ప్రజలలో పర్యాటకం, సముద్రయానం పట్ల ఆసక్తి కలిగిన ఔత్సాహికులు ప్రపంచయానం మొదలు పెట్టటం వల్ల స్థానిక భాషలు ఇతర భాషల ప్రభావానికి గురవటం జరిగింది. కాలక్రమేణా అన్ని భాషలు ఇతర సమీప భాషల పదజాల పరస్పర సంకరం ద్వారా కొన్ని భాషలు ఇతర భాషల కంటే వేగంగా వ్యాప్తి చెందాయి. దీనికి ఇంగ్లీష్ ఉదాహరణ.

ఒకే భాష మాట్లాడే ప్రజలు అనేక దేశాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్నప్పుడు ఆ భాష కేవలం అంతర్జాతీయ భాష మాత్రమే అవుతుంది. అలా కాక, వివిధ దేశాల్లో ఉండే భాషాశాస్త్రవేత్తలు, పాలకులు, విధాన రూపకర్తలు కూడా ఒకే భాష మాట్లాడటం మొదలుపెట్టినప్పుడు, ఆ భాష ప్రపంచ (గ్లోబల్)భాషగా మారుతుందని భాషాశాస్త్రవేత్తల అభిప్రాయం. బ్రిటిష్ సామ్రాజ్యం ప్రపంచమంతా వ్యాపించి ఉన్న రోజుల్లో ఇంగ్లీషు ఒక అంతర్జాతీయ భాష గా మాత్రమే ఉండింది. కాని 1980 తర్వాతనే ఇంగ్లీషు ఒక గ్లోబల్ భాషగా పరిణమించటం మొదలుపెట్టింది. చాలా కాలం పాటు ఇంగ్లీషుకి దూరంగా ఉన్న చైనా లాంటి మహాదేశం కూడా ఇప్పుడు ఇంగ్లీషు నేర్చుకోక తప్పని స్థితికి ఇంగ్లీషు చేరుకుంది. భాషాశాస్త్రవేత్తల ప్రకారం ఒక భాష ప్రపంచ భాష గా ఎదగాలంటే ఉండవలసిన ఈ లక్షణాలను సూత్రప్రాయంగా పేర్కొన్నారు.
ఒక భాష ప్రపంచభాషగా ఎదగడానికి ఆ భాషని మాట్లాడే ప్రజల సంఖ్యతోగాని, ఆ దేశం పరిమాణంతోగాని, ఆ భాషతాలూకు వ్యాకరణ నిర్మాణంతో గాని సంబంధం లేదు.
అలాగే ఒక భాష ప్రపంచానికి పరిచయం కావడానికి, ఆ భాష మాట్లాడేవాళ్ళ రాజకీయ శక్తి తొలిరోజుల్లో ఉపయోగపడుతుంది. కాని, ఆ తరువాత కేవలం రాజకీయ శక్తి వల్ల ఆ భాష గ్లోబల్ భాషగా మారిపోదు.
ఒక భాష అంతర్జాతీయ స్థాయినుంచి ప్రపంచభాషగా మారే క్రమంలో అన్నిటికన్నా ముందు అవసరమైంది ఆ భాష కుండే చలనశీలత. అంటే వివిధ ప్రపంచ పరిణామాల్ని ఆ భాష ఎంత తొందరగా పట్టుకోగలదు, వ్యక్తం చేయగలదు అన్నది ముఖ్యం.
రెండవది, ఒక భాష ప్రపంచభాష కావాలంటే, ఆ భాష నేర్చుకోవడంలో ఒక ఆర్థిక ప్రయోజనం ఉండాలి. అంటే, ఆ భాష జీవనోపాధి భాషగా కూడా వికసించవలసి ఉంటుంది. ఒక భాష జీవనోపాధి భాషగా మారాలంటే, ఆ భాష మాట్లాడే ప్రజలు అంతర్జాతీయ వాణిజ్యంలోనూ, వస్తుసేవల ఉత్పత్తిలోనూ ప్రధానపాత్ర పోషించగలగాలి. ప్రపంచంలోని వివిధ దేశాలవారికి ఆ మూలభాషా ప్రజలతో మాట్లాడే అవసరం ప్రతిరోజూ కలగాలి.
ఇటీవల అంతర్జాతీయ పరిణామాలని విశ్లేషిస్తే, సమీపకాలంలో అయినా ప్రపంచ ఆధిపత్యం కోసం, అమెరికాకు ప్రత్యామ్నాయం తయారవటానికి గట్టిగా ప్రయత్నిస్తున్న చైనా, భారత్ లు కేవలం ఆర్థికంగా బలంగా ఉంటే మాత్రమే సరిపోదు.ప్రపంచ భౌగోళిక రాజకీయాలలో, అంటే వెనుక పడిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలకు సానుకూలంగా వ్యవహరించటం,ప్రకృతి విపత్తులాంటి పరిస్థితుల్లో తక్షణం స్పందించటం, అంతర్జాతీయ విపణిలో తమ దేశ కరెన్సీని డాలర్ కి ప్రత్యామ్నాయంగా ఉండేలా చూసుకోవటం లాంటి అవధుల్ని అధిగమించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆ దేశభాషల్లో ఏదో ఒక భాషని అంతర్జాతీయ భాష స్థాయి నుండి ప్రపంచభాష స్థాయికి చేరుకునేలా కృషి చెయ్యవలసి ఉంటుంది.



ఒక భాష ప్రపంచభాషగా పరిణామం చెందాలంటే అది ఉపాధి భాషగా మారితే సరిపోదు ఆ భాషలో అత్యంత మౌలికమైన వైజ్ఞానిక, సాంకేతిక, తాత్విక వాఙ్మయం రావలసి ఉంటుంది. ఒక భాష సుసంపన్నం కావాలంటే గొప్ప సాహిత్యం రావాలి. కాని, గత రెండు వందల ఏళ్ళుగా ఏ భాషలో మౌలికమైన వైజ్ఞానిక పరిశోధన, తాత్విక చింతన, చర్చ జరుగుతున్నాయో ఆ భాషలు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అంతేకాకుండా మూలభాషలో ఎన్ని ప్రామాణిక గ్రంథాలు వస్తున్నాయి, అవి ఎన్ని భాషల్లోకి తర్జుమా అవుతున్నాయి అనేది కూడా పరిగణించవలసి ఉంటుంది.
ఈనేపథ్యంలో భారతదేశపు ప్రస్తుత, ప్రపంచ భౌగోళిక రాజకీయాలు, వ్యూహాత్మక అడుగులు,అంతర్జాతీయ సంబంధాలు, ఆర్థిక పరిపుష్టి,మొదలైన విషయాలను మినహాయిస్తే భారతీయ భాషలు,వాటి చరిత్ర, సాహిత్యం, చింతన,చర్చ ,వాఙ్మయాల ఆధారంగా ఏ భారతీయ భాషని ప్రపంచభాషగా మార్చుకోవచ్చొ పరిశీలిస్తే సంస్కృతం, హిందీ, తమిళ్,తెలుగు మాత్రమే ముందు వరుసలో ఉంటాయి.వాస్తవానికి సంస్కృతం ఈ పోటిలోనుండి ముందుగా నిష్క్రమించాల్సిన పరిస్థితి. ఏ భాష అయితే తన పదజాలన్ని ఇతర భాషలకు ఇచ్చి, ఇతర భాషల పదజాలన్ని తనలో ఇముడ్చుకోగలదో ఆ భాష మాత్రమే పరిఢవిల్లుతుంది. సంస్కృతం ఇవ్వటమే కానీ తీసుకోవటం లేక పూర్తి శుద్ధభాషగా,రాజభాషగా మిగిలింది.ఇక మిగిలిన హిందీ,తమిళ్, తెలుగు ఈ మూడు భాషల చారిత్రక, సాహిత్య, వాఙ్మయ నేపథ్యం, ప్రపంచభాషగా మారటానికి వాటికున్న సమాన అవకాశాలని సజీవంగా ఉంచుకున్నప్పటికి అది అంత ఆషామాషీ కాదు.

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం 2020 లో భారతీయ భాషలలో అకడమిక్ రచనలను ప్రోత్సాహించటం ఓ సానుకూల అంశం. కానీ ఇప్పుడున్న మౌలిక, వైజ్ఞానిక సాంకేతిక,తాత్విక వాఙ్మయం కంటే ఇంకా,ఇంకా అధికంగా రావలసి ఉంది. అనేక శాస్త్ర,సాంకేతిక పుస్తకాలు,శాస్త్ర సంబంధ నిఘంటువులు,రావలసి ఉంది.అంతేకాదు విశ్వవిద్యాలయాలు,పరిశోధన కేంద్రాలు తమ జ్ఞానసంపద ఇతర అంతర్జాతీయ భాషల్లోకి తర్జుమా అయ్యేంతటి ప్రామాణికంగా తీసుకురావలసి ఉంటుంది.

2050 కల్లా ప్రపంచ జనాభా సమీకరణాలు పూర్తిగా మారిపోయి,ఉత్పత్తిలో చురుకుగా పాల్గొనే యువత అత్యధికంగా భారతదేశంలో మాత్రమే ఉంటుంది. ఇది భారతీయ ఆర్థిక పరిస్థితిని అంతర్జాతీయంగా పరిపుష్టం చేసి ఓ బలమైన ఆర్థికశక్తిగా రూపొందే క్రమంలో, అసలు మన భారతీయ భాషలు ఎక్కడ ఉన్నాయి, అవి ఉత్పత్తి చేస్తున్న జ్ఞానసంపద ఎంత,ఎంత కాలంలో ఎంత కృషి చెయ్యాలి అనే నిర్దిష్ట అంచనాలు, దీర్ఘకాలిక ప్రణాళికలతొ ఆచార్యులు, పరిశోధకులు, భాషాశాస్త్రవేత్తల, నిర్విరామ కృషి చెయ్యటం ద్వారా మాత్రమే ఓ భారతీయ భాష ప్రపంచభాషగా మారే అవకాశం ఉంది.

మాతృభాషను కాపాడటం అంటే కేవలం ఒక భాషను సంరక్షించడం కాదుభవిష్యత్ తరాల ఆలోచనా స్వాతంత్ర్యాన్ని రక్షించడం.

భాష జీవించి ఉండాలి అంటే అది మాట్లాడబడాలి; చదవబడాలి; రాయబడాలి ,పరిశోధించబడాలి; ప్రపంచంతో సంభాషించబడాలి.

**(అంతర్జాతీయ భాష,ప్రపంచ భాషలకు సంబంధించిన సమాచారం ఇంటర్నెట్ సేకరణ)**

**డాక్టర్ శామ్యూల్ జాన్ ఆదూరి**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజి**
**ఆంధ్రా యూనివర్సిటీ**
**8317563725**
**20/02/2026**

# విద్యా రంగంలో ఏఐ : చిన్నారులపై ఏలాంటి ప్రభావం పడుతుంది..?




**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)** అనేది రోజువారీ జీవితంలో ఒక భాగమైపోయింది. సాధారణ విషయాల నుంచి ప్రోగ్రామింగ్ వంటి అధునాతన సమస్యల పరిష్కారాల వరకు ఇది సహాయ పడుతుంది. విద్యారంగంలో ఏఐ అత్యంత ఆశాజనకంగా ఉన్న రంగాల్లో ఒకటి. ఇది అడ్మినిస్ట్రేటివ్ ప్రక్రియలు, బోధనలో ఉపయోగపడుతుంది. అయితే, ఏఐ ఒక సహాయక సాధనంగా ఉండాలంటే, విద్యార్థులు దీనిపై పూర్తిగా ఆధారపడకుండా, వారిని శక్తివంతం చేసేలా దీనిని జాగ్రత్తగా ఉపయోగించాలి.

**బోధన ఏఐ..**

విద్యరంగంలో, ఏఐ కేవలం ఒక సాధనం మాత్రమే కాదు, అది ఒక అభ్యాస సహాయకుడిగా మారుతోంది. ఉపాధ్యాయుల స్థానాన్ని భర్తీ చేయలేదు, వారికి మరింత మెరుగైన, అందుబాటులో ఉండే బోధనను అందించడంలో సహాయపడవచ్చు. అయితే, ఉపాధ్యాయులు ఈ వ్యవస్థలను ఎలా ఉపయోగించాలో నేర్చుకోవడమే కాకుండా, వాటి నైతిక, సామాజిక చిక్కులను కూడా పరిగణలోకి తీసుకోవాలి.

ఏఐ ప్రతి విద్యార్థి అవసరాలకు అనుగుణంగా పాఠాలను మార్చడానికి, సమానత్వాన్ని నిర్ధారించడానికి, చాలామంది విద్యార్థులు కోల్పోయే జ్ఞానానికి ప్రాప్యతను అందిస్తుంది. ఇది కంటెంట్‌ను నిర్వహించడం, సమాచారాన్ని క్రోడీకరించడం, పాఠాలను ప్రణాళిక చేయడం వంటి పనులను కూడా సులభతరం చేస్తుంది.

రెండు వైపుల పదును ఉన్న కత్తి..

ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ఏఐతో కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయని పరిశోధకులు చెబుతున్నారు. కష్టమైజ్డ్ లెర్నింగ్ తో పాటు, దుర్వినియోగం, ఎక్కువగా ఆధారపడటం, నైతిక సమస్యల వంటివి దీనితో ముడిపడి ఉన్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విధాన రూపకర్తలు దీని గురించి అవగాహన కలిగి ఉండాలి. అప్పుడే ఏఐ విద్యా విలువను పెంచడానికి అవకాశం ఉంటుంది.

**విద్యలో ఏఐ ప్రయోజనాలు..**

**లెర్నింగ్ ప్రాసెస్:** ఏఐ వ్యక్తిగత అభ్యాస వేగం, ప్రాధాన్యతలకు అనుగుణంగా పాఠాలను మార్చగలదు. ఇది జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం, ప్రేరణను పెంచుతుంది.

మెరుగైన విద్యా ఫలితాలు: విద్యార్థులు ఏఐ టూల్స్ ద్వారా సేవలను పొందవచ్చు. ఎప్పటికప్పుడు అప్ డేట్స్ అందుకోవడానికి వీలుంటుంది.

ఇంటెలిజెంట్ ట్యూటరింగ్ సిస్టమ్స్: వ్యక్తిగత మద్దతు, అభ్యాసంలో స్వయంప్రతిపత్తి, తక్షణ అభిప్రాయం ద్వారా చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తాయి. ప్రయోజనాలు

**నష్టాలు, సవాళ్లు**

**ఎక్కువగా ఆధారపడటం:** విద్యార్థులు ప్రతిదానికీ ఏఐపై ఆధారపడితే, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, స్వతంత్ర సమస్య పరిష్కారం వంటివి బలహీనపడవచ్చు.

**ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదు:** ఏఐ డేటా ప్రాసెసింగ్‌లో బలంగా ఉంటుంది కానీ, మద్దతు, తీర్పు, భావోద్వేగ అవగాహన విషయంలో పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. కానీ విద్యలో మానవ పాత్రకు ప్రాముఖ్యత ఏ మాత్రం తగ్గదు.

**సామాజిక ఒంటరితనం:** నేర్చుకోవడం అనేది ఒక సామాజిక ప్రక్రియ. క్లాస్‌రూమ్ తో సంబంధం లేకుండా ఏఐను ఎక్కువగా ఉపయోగిస్తే, కమ్యూనికేషన్ సహకారం మద్దతు తగ్గుతుంది.

**నైతిక, పక్షపాత సమస్య :** ఏఐ వ్యవస్థలు వాటికి శిక్షణ ఇచ్చిన డేటా విశ్లేషణలో ఖచ్చితత్వం లేకపోవచ్చు. ఇది సరైన ఫలితాలు చూపించక దాపోవచ్చు. గోప్యత సమస్యలుగా ఉంటాయి.

**ఉపాధ్యాయుల బోధన.**

ఉపాధ్యాయుల బోధనకు పూర్తి ప్రత్యామ్నాయంగా కాకుండా, ఏఐ ని ఒక సహాయక వ్యవస్థగా చూడాలి. సరైన శిక్షణ, నైతిక చట్రాలతో, ఏఐ విద్యను మెరుగుపరిచే ఒక సహాయక భాగస్వామిగా పనిచేస్తుంది. విద్యార్థులు ఉపాధ్యాయులు విధాన రూపకర్తలు, తల్లిదండ్రులు అందరూ కలిసి పనిచేసి, భవిష్యతు కోసం ఏఐని (responsibly )బాధ్యతాయుతంగా, ప్రభావవంతంగా ఉపయోగించాలి.

# గుండెకు పరుగు బలం: రక్తపోటు తగ్గడానికి ఏరోబిక్ వ్యాయామం ఎలా పనిచేస్తుంది?



శరీరాన్ని కదపడం అనేది నిజంగానే ఓ ఔషధంలా పనిచేస్తుందని, ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి వ్యాయామం చాలా కీలకం అని వైద్య నిపుణులు ఎప్పుడూ చెబుతూనే ఉంటారు. అయితే, ఏరోబిక్ వ్యాయామం (అనేది రక్తపోటును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుందని ప్రముఖ హార్ట్ సర్జన్ ఒకరు వివరిస్తున్నారు. జార్జియాకు చెందిన ప్రముఖ కార్డియోవాస్కులర్ సర్జన్ డాక్టర్ జెరెమీ లండన్, ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ఈ కీలక విషయాన్ని పంచుకున్నారు. "నేను ఒక హార్ట్ సర్జన్‌గా చెబుతున్నాను, కదలిక అనేది నిజంగానే మందు. క్రమం తప్పకుండా ఏరోబిక్ వ్యాయామం చేయడం కంటే సమ-ర్థవంతంగా రక్తపోటును తగ్గించేవి చాలా తక్కువ" అని ఆయన బలంగా చెప్పారు. చురుకుగా ఉండటం, కదలికను రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవడం ఎంత ముఖ్యమో ఆయన నొక్కిచెప్పారు.

రక్తనాళాలకు 'రిట్రైనింగ్' ఎలా పనిచేస్తుంది?

ఏరోబిక్ వ్యాయామం చేస్తున్నప్పుడు, మన రక్తనాళాల వ్యవస్థకు వాస్తవానికి ఒక రకమైన 'శిక్షణ' ఇస్తున్నట్టేనని డాక్టర్ లండన్ వివరించారు. ఈ శిక్షణ ద్వారా రక్తనాళాలు, ధమనులు మరింత సౌకర్యవంతంగా , రిలాక్స్‌డ్‌గా, చు-రుకుగా ఉండడం నేర్చుకుంటాయి.

**నైట్రిక్ ఆక్సైడ్ విడుదల కీలకం:**

ఏరోబిక్ వ్యాయామం ద్వారా శరీరంలో జరిగే లోతైన, సానుకూల శారీరక ప్రభావాన్ని ఆయన వివరించారు. "ఏరోబిక్ శిక్షణ వల్ల సిస్టమిక్ వాస్కులర్ రెసిస్టెన్స్ తగ్గుతుంది. దీని అర్థం ఏంటంటే, మీ రక్తనాళాలు సంకోచించడం తగ్గి, శరీరమంతా రక్తాన్ని పంపడానికి మీ గుండె అంతగా శ్రమించాల్సిన అవసరం ఉండదు" అని డాక్టర్ లండన్ తెలిపారు.

మీరు నడిచినా, పరుగెత్తినా, సైకిల్ తొక్కినా, లేదా ఈత కొట్టినా, మీ రక్తనాళాలు నైట్రిక్ ఆక్సైడ్‌ను విడుదల చేస్తాయి. నైట్రిక్ ఆక్సైడ్ అనేది శక్తివంతమైన వాసోడైలేటర్ ఇది రక్తనాళాల గోడలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

దీనర్థం, ఏరోబిక్ వ్యాయామాలు చేయడం వల్ల మీ గుండె తన పనిని మరింత సులభంగా, సమర్థవంతంగా చేయడంలో మీరు సహాయం చేస్తున్నారన్నమాట.

ధమనులకు బలం

దీని గురించి డాక్టర్ లండన్ ఇంకా వివరిస్తూ, "క్రమంగా, ఈ పునరావృత చర్య మీ ధమనుల అంతర్గత పొర అయిన ఎండోథెలియం కు తిరిగి శిక్షణనిస్తుంది. దానివల్ల అవి మరింత రిలాక్స్‌డ్‌గా, సౌకర్యవంతంగా, చురుకుగా ఉంటాయి" అని చెప్పారు.

మరో మాటలో చెప్పాలంటే, ఏరోబిక్ కదలికలు స్థిరమైన గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి. ధమనులు రిలాక్స్‌డ్‌గా, వాటి నిరోధకత తగ్గినప్పుడు, రక్తం సులభంగా ప్రవహిస్తుంది. ఇది గుండె వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించి, రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

ఒత్తిడిని తగ్గిస్తుంది, నాడీ వ్యవస్థకు మేలు చేస్తుంది ఏరోబిక్ వ్యాయామం వల్ల ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఇది ఒత్తిడిని కలిగించే హార్మోన్లను తగ్గిస్తుంది. దాంతో శరీరం సహజంగా రిలాక్స్ అయ్యి, తిరిగి శక్తిని పుంజుకోవడానికి మద్దతు ఇస్తుంది.

"ఏరోబిక్ వ్యాయామం మీ సింపథెటిక్ నాడీ వ్యవస్థను కూడా నిశ్శబ్దం చేస్తుంది. ఇది రక్తనాళాల సంకోచానికి (%ఝుంశీషశీఅర్‌తీఅవ్‌ఆశీఅ%) కారణమయ్యే హార్మోన్లను తగ్గిస్తుంది. దీంతో ఒత్తిడి కూడా తగ్గుతుంది," అని డాక్టర్ లండన్ వివరించారు.

కాబట్టి, ఏరోబిక్ వ్యాయామం వల్ల డబుల్ బెనిఫిట్స్ ఉన్నాయి. ఇది ధమనులను రిలాక్స్‌డ్‌గా ఉంచడమే కాకుండా, ఒత్తిడిని కూడా సమర్థవంతంగా తగ్గిస్తుంది. దీనివల్ల రక్తపోటు తగ్గి, మొత్తంమీద గుండె ఆరోగ్యం మె-రుగుపడుతుంది. రోజువారీ ఏరోబిక్ వ్యాయామం చేయడం వల్ల, కాలక్రమేణా గుండె మరింత సమర్థవంతంగా పనిచేస్తూ, మనసు కూడా ప్రశాంతమైన స్థితికి చేరుకుంటుంది.

# 'అడల్ట్ మోడ్' తీసుకొస్తున్న చాట్ జీపీటీ కండిషన్స్ అప్లై ?




ప్రస్తుతం AI ట్రెండ్ నడుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్న ఓపెన్‌ఏఐ.. తమ చాట్‌జీపీటీకి మరో కీలక ఫీచర్‌ను పరిచయం చేయనుంది. 'అడల్ట్ మోడ్' పేరుతో ఈ కొత్త సదుపాయం తీసుకొస్తుంది. కేవలం పెద్దలను మాత్రం టార్గెట్ చేస్తూ 2026 మొదటి త్రైమాసికంలో ఇది అందుబాటులోకి వస్తుందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

ఓపెన్‌ఏఐ అప్లికేషన్స్ సీఈఓ ఫిడ్జీ సిమో, జీపీటీ-5.2 మోడల్‌పై జరిగిన సమావేశంలో దీనిపై ప్రకటన చేశారు. 'అడల్ట్ మోడ్' కేవలం వయస్సు నిర్ధారించబడిన వయోజనులకు మాత్రమే ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. మైనర్లు దీనిని వినియోగించకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని.. కొన్ని దేశాల్లో వయస్సు ధృవీకరణ ప్రక్రియను ఇప్పటికే పరీక్షిస్తున్నట్లు వివరించారు.

కాగా ఈ ఫీచర్ డిఫాల్ట్‌గా నిలిపివేయబడి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు వయసు ధ్రువీకరణ పూర్తి చేసుకున్న తర్వాతే 'అడల్ట్ మోడ్' కంటెంట్‌ను యాక్సెస్ చేయగలరని క్లారిటీ ఇచ్చారు. ఈ మోడ్‌కు నిర్దిష్ట పరిమితులు ఉంటాయని సంస్థ తెలిపింది. దీనిపై ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ తన ఎక్స్ ఖాతా ద్వారా స్పందించారు. సున్నితమైన కంటెంట్‌ను బాధ్యతాయ-ుతంగా నిర్వహించేందుకే ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఈ వ్యవహారం టెక్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# స్కామ్స్‌ని అడ్డుకోవడంలో ఐఫోన్ కన్నా ఆండ్రాయిడ్ బెటర్ : గూగుల్




మొబైల్ స్కామ్‌లను అడ్డుకోవడంలో ఐఓఎస్ కన్నా ఆండ్రాయిడ్ మెరుగ్గా పనిచేస్తోందని గూగుల్ సంచలన ప్రకటన చేసింది! ఈ మేరకు తాజాగా జరిగిన ఒక సర్వేకి సంబంధించిన వివరాలను పంచుకుంది. సెక్యూరిటీకి పెట్టింది పేరుగా ఉన్న యాపిల్ డివైజ్‌లకు ఇది సవాలు విసిరే విధంగా ఉంది.

మొబైల్ ఫోన్ల ద్వారా జరిగే మోసాలను అడ్డుకోవడంలో యాపిల్ ఐఓఎస్ ఆపరేటింగ్ సిస్టమ్ కంటే తమ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమే మరింత సమర్థవంతంగా పనిచేస్తోందని గూగుల్ సంస్థ ప్రకటించింది! ఇటీవలి సర్వేలు, పరిశోధనల నుంచి లభించిన వివరాలను పంచుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత రక్షణ వ్యవస్థలు.. యూజర్లను మోసాలు, అనవసర కమ్యూనికేషన్ల బారి నుంచి కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని గూగుల్ తెలిపింది.

**ఆ విషయంలో ఐఓఎస్ కన్నా ఆండ్రాయిడ్ బెటర్!**

%ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 400 బిలియన్ డాలర్ల నష్టాన్ని కలిగిస్తున్న స్కామ్స్ సమస్యను ఎదుర్కోవడంలో ఆండ్రాయిడ్‌లోని తమ ఏఐ టూల్స్ ఎంతగానో తోడ్పడుతున్నాయని గూగుల్ తాజాగా విడుదల చేసిన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. ఆండ్రాయిడ్ భద్రతా వ్యవస్థలు ప్రతి నెలా 10 బిలియన్లకు పైగా హానికరమైన కాల్స్, మెసేజ్‌లను అడ్డుకుంటున్నాయని కంపెనీ వెల్లడించింది.

యూగోవ్ అనే సంస్థ 5,000 మంది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులపై నిర్వహించిన సర్వే వివరాలను కూడా ఈ నివేదికలో చేర్చారు. ఐఫోన్ వినియోగదారులతో పోలిస్తే, ఆండ్రాయిడ్ యూజర్లు, ముఖ్యంగా పిక్సెల్ ఫోన్లు వాడుతున్నవారు, మోసపూరిత టెక్ట్స్ మెసేజ్‌లు (స్కామ్ టెక్ట్స్), కాల్స్ తక్కువగా ఎదుర్కొంటున్నారని ఈ డేటా చెబుతోందని గూగుల్ తెలిపింది.

**సర్వే ఫలితాల్లో స్పష్టమైన తేడా!**

ఈ సర్వేలో వెల్లడైన కీలక అంశాలు:

మునుపటి వారంలో తమకు అసలు ఎలాంటి స్కామ్ మెసేజ్‌లు రాలేదని చెప్పిన ఆండ్రాయిడ్ యూజర్లు.. ఐఓఎస్ యూజర్ల కన్నా 58% ఎక్కువగా ఉన్నారు.

పిక్సెల్ ఫోన్ యూజర్ల విషయానికి వస్తే, ఐఫోన్ వినియోగదారులతో పోలిస్తే, వీరు అసలు మోసపూరిత మెసేజ్‌లను అందుకోలేదని చెప్పే అవకాశం ఏకంగా 96% అధికంగా ఉంది.

మరోవైపు, ఒక వారంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ స్కామ్ మెసేజ్‌లను అందుకున్న ఐఓఎస్ యూజర్లు, ఆండ్రాయిడ్ యూజర్ల కన్నా 65% ఎక్కువగా ఉన్నారు.

మొబైల్ స్కామ్స్ ప్రయత్నాలను అడ్డుకోవడంలో తమ పరికరం అసలు సమర్థంగా లేదని చెప్పిన ఐఫోన్ యూజర్లు ఏకంగా 150% అధికంగా ఉండటం గమనార్హం!

ఈ ఆధిక్యత తమకు లభించడానికి.. మెసేజెస్ యాప్‌లోని స్పామ్ ఫిల్టరింగ్, మోసపూరిత సంభాషణలను గుర్తించే ఆన్-డివైస్ స్కామ్ డిటెక్షన్, యూజర్లు కాల్స్ ఆన్సర్ చేయకముందే అనుమానాస్పద కాల్స్‌ను ఫిల్టర్ చేసే ఫోన్ యాప్ కాల్ స్క్రీన్ వంటి అనేక బిల్ట్-ఇన్ టూల్స్ కారణమని గూగుల్ సంస్థ పేర్కొంది.

**గూగుల్ వాదనకు మద్దతు!**

గూగుల్ తన వాదనలకు మద్దతుగా కౌంటర్‌పాయింట్ రీసెర్చ్, లెవియాథన్ సెక్యూరిటీ గ్రూప్ వంటి సంస్థలు నిర్వహించిన బాహ్య అధ్యయనాలను కూడా ఉదహరించింది.

కౌంటర్‌పాయింట్ నివేదిక ప్రకారం.. ఐఓఎస్‌లో కేవలం రెండే కీలక భద్రతా అంశాల్లో ఏఐ ఆధారిత భద్రతలు ఉండగా, ఆండ్రాయిడ్‌లో తొమ్మిది ముఖ్యమైన భద్రతా విభాగాలలో ఏఐ ఆధారిత రక్షణలు ఉన్నట్టు తేలింది.

లెవియాథన్ సంస్థ చేసిన అధ్యయనంలో.. ఆండ్రాయిడ్ ఫోన్లు, ముఖ్యంగా గూగుల్ పిక్సెల్ ఫోన్లు, వేరే థర్డ్-పార్టీ యాప్‌లు అవసరం లేకుండానే మోసాల నుంచి మెరుగైన డిఫాల్ట్ ప్రొటెక్షన్ ని అందిస్తున్నాయని తేల్చింది.

సుదీర్ఘకాలంగా యూజర్ల భద్రత, గోప్యతకు ప్రాధాన్యత ఇస్తుందనే యాపిల్ సంస్థకున్న పేరుకు గూగుల్ తాజా నివేదిక ఒక సవాలుగా మారే అవకాశం ఉంది.

యాపిల్ ఇటీవల "అపరిచిత కాలర్ల స్క్రీనింగ్" వంటి ఫీచర్లను జోడించినప్పటికీ, కొత్తగా పుట్టుకొస్తున్న మోసాల పద్ధతులను ఆటోమేటిక్‌గా గుర్తించి, అడ్డుకోవడంలో ఆండ్రాయిడ్‌కు చెందిన మల్టీ-లేయర్ ఏఐ ప్రొటెక్షన్ వ్యవస్థ మెరుగైనదని గూగుల్ పేర్కొంది.

# పుట్టుకతోనే అధిక కొలెస్ట్రాల్



కొవ్వు పదార్థాలు ఎక్కువగా తినటం, శారీరక శ్రమ చేయకపోవటం వంటివి కొలెస్ట్రాల్ పెరగటానికి దోహదం చేస్తాయనేది తెలిసిందే. అయితే కొందరికి పుట్టుకతోనే కొలెస్ట్రాల్ చాలా అధికంగా ఉండొచ్చు. దీన్నే ఫ్యామిలియర్ హైపర్‌కొలెస్టెరోలీమియా అంటారు. ఇందులో ప్రధానంగా చెడ్డ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) మోతాదులు పెరుగుతాయి. ఇది రక్తనాళాల్లో పేరుకుపోయి, పూడికలు ఏర్పడేలా చేస్తుంది. వంశపారంపర్యంగా కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటానికి మూలం తల్లిదండ్రుల నుంచి సంక్రమించే జన్యువులు. చాలామందిలో లో డెన్సిటీ లైపోప్రొటీన్ రిసెప్టర్ (ఎల్‌డీఆర్) జన్యు మార్పులు కారణమవుతుంటాయి. కొందరికి అపోబ్ లేదా పీసీఎస్‌కే9 జన్యువుల్లో తలెత్తే మార్పులూ దోహదం చేయొచ్చు. సాధారణంగా ఈ జన్యువులు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ తొలగటానికి తోడ్పడతాయి. ఇవి సరిగా పనిచేయకపోతే ఎల్‌డీఎల్ మోతాదులు పెరుగుతాయి. ఇవి 100 ఎంజీ/డీఎల్ ఉండటం మంచిది. కానీ వంశపారంపర్య సమస్య గలవారిలో దీని మోతాదులు గణనీయంగా ఎక్కువగా ఉంటాయి. రెండు నుంచి ఐదు సార్లు పరీక్ష చేసి, అన్నిసార్లూ 200 ఎంజీ/డీఎల్, అంతకన్నా మించితే ఫ్యామిలియర్ హైపర్‌కొలెస్టెరోలీమియాగా నిర్ధారిస్తారు. ఇందులో రక్తనాళాలు దెబ్బతినటం ముందే మొదలవుతుంది. గుండె, పక్షవాతం ముప్పులూ త్వరగా పెరుగుతాయి. అందువల్ల కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మంచిది.

కొలెస్ట్రాల్ పరీక్ష: కుటుంబంలో ఎవరైనా ఫ్యామిలియర్ హైపర్‌కొలెస్టెరోలీమియా బాధితులున్నట్టయితే 9-11 ఏళ్లలో, అంతకన్నా ముందే కొలెస్ట్రాల్ పరీక్ష చేయించుకోవటం మొదలెట్టాలి. పెద్దవాళ్లయితే కనీసం ప్రతి ఐదేళ్లకోసారి చేయించుకోవాలి. ఎందుకంటే కొలెస్ట్రాల్ ఎక్కువున్నా ఎలాంటి లక్షణాలూ ఉండవు. పరీక్షతో గుర్తించటం ఒక్కటే మార్గం. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం: ఇవి ఎల్‌డీఎల్ తగ్గటానికి తోడ్పడతాయి. అలాగే ఇతరత్రా మార్గాల్లో గుండెజబ్బు ముప్పు తగ్గిస్తాయి. మందులు: వంశపారంపర్య కొలెస్ట్రాల్ సమస్య గలవారికి మందులూ అవసరం. డాక్టర్లు వీటిని సూచిస్తే విధిగా వాడుకోవాలి. ఇతరులకూ పరీక్ష: ఇంట్లో ఎవరికైనా ఫ్యామిలియర్ హైపర్‌కొలెస్టెరోలీమియా ఉన్నట్టు తేలితే సన్నిహిత కుటుంబ సభ్యులూ కొలెస్ట్రాల్ పరీక్ష చేయించుకోవటం మంచిది. పాలీజెనిక్ ముప్పు కొందరికి ఏదో ఒక జన్యువు కాకుండా చాలా జన్యువుల్లో స్వల్ప మార్పుల (పాలీజెనిక్) మూలంగానూ పుట్టుకతోనే కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండొచ్చు. ప్రతి ఒక్క మార్పూ కొద్దికొద్దిగా కొలెస్ట్రాల్ పెంచుతూ వస్తాయి. అన్నీ కలిసి క్రమంగా అధిక కొలెస్ట్రాల్ ముప్పు పెరిగేలా చేస్తాయి. చిన్నతనంలో దీనికి సంబంధించి ఎలాంటి లక్షణాలూ కనిపించవు. ఫ్యామిలియర్ హైపర్‌కొలెస్టెరోలీమియా తల్లిదండ్రుల నుంచి నేరుగా సంక్రమిస్తుంది గానీ పాలీజెనిక్ ముప్పు అలా కాదు. ఈ జన్యుమార్పులు కుటుంబాల్లో తాత, ముత్తాత, అమ్మమ్మ, నాన్నమ్మల నుంచీ కొనసాగుతూ వస్తుంటాయి. అంటే తల్లిదండ్రులకు లేకపోయినా వారి పిల్లలకు సంక్రమించొచ్చు అన్నమాట.

# అవకాశాల ఆకాశంలో క్లౌడ్ కంప్యూటింగ్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటాల ప్రవేశంతో క్లౌడ్ కంప్యూటింగ్ మార్కెట్ మరింత బలపడింది. సరసమైన ధరలతో ఐటీ, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్న ఈ రంగానికి ఏ ఢోకా లేదని నిపుణులు తేల్చి చెబుతున్నారు. చింతలేని ఇలాంటి పరిశ్రమలో అవకాశాలు అన్వేషిస్తే వెంటనే లభిస్తాయి. ఉద్యోగ భద్రతతో దీర్ఘకాలం నిశ్చింతగా ఉండవచ్చు. మీకు రిఫ్రిజిరేటర్ లేదు. కానీ, తాజా కూరగాయలూ, పండ్లూ, పాలూ మీరు కోరుకున్నప్పుడు ఆర్డర్ చేస్తే పది నిమిషాల్లో వచ్చే-స్తాయి. ఇది మీకు హాయీ, లాభదాయకమూ. ఎందుకంటే మీకు కావలసిన సామగ్రిని పెద్ద మొత్తంలో కొని నిల్వ ఉంచాల్సిన పని లేదు. ఎంతో ఖర్చు ఆదా కూడా. ఎంత కావాలో అంతవరకే ఎప్పటికప్పుడు ఆర్డర్ చేసుకోవచ్చు.

ఇదేదో ఫుడ్, నిత్యావసర సరుకుల డెలివరీ యాప్ ఆధారిత ఈ-కామర్స్ గురించి చెబుతున్నట్టు అన్పిస్తోందా? నిత్యజీవితంలో మనం ఎదుర్కొనే ఒక సవాలుకు పరిష్కారం చూపే ఆధునిక పరిశ్రమ.. సరిగ్గా ఇదే సూత్రంపై అనూహ్యంగా ఎదుగుతోంది. **క్లౌడ్ కంప్యూటింగ్..** పేరు వినూత్నంగా కన్పిస్తున్నట్టుగానే ఒక సరికొత్త ఆలోచన నుంచి పుట్టిందిది. మొబైల్ ఫోన్లూ, కంప్యూటర్లూ ఇంటర్నెట్ (వైఫై) ఆధారితంగా నడుస్తుంటాయని మనకు తెలుసు. అయితే మనకెంత డేటా సపోర్ట్ కావాలో ముందుగా తెలియదు. అంచనా వేసుకున్న ప్రకారం పరిమిత డేటాతో పనిచేస్తుంటాం. అయితే భవిష్యత్తులో చేపట్టే పనికి మనకు వస్తున్న కంటెంటును బట్టి అదనపు డేటా అవసరం. అది తాత్కాలికం కావచ్చు. అలాంటప్పుడు అదనపు డేటాను శాశ-్వతంగా కొనుగోలు చేస్తే భవిష్యత్తులో భారం అవుతుంది.

ఈ సందర్భమే క్లౌడ్ కంప్యూటింగ్ అనే భారీ పరిశ్రమ అవతరించడానికి కారణమైంది. మన అవసరానికి తాత్కాలికంగా గానీ, పెరిగిన అవసరాలకు తగినట్టు కానీ డేటా విక్రయించేందుకు బడా కార్పొరేట్ కంపెనీలు క్యూ కడుతున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, అదానీ.. ఇలా డేటా విక్రయ రంగంలో దూసుకువెళుతున్నాయి.

**మనకు సౌలభ్యం.. వారికి లాభం**

ఏ వ్యాపారమైనా విన్-విన్ రిలేషన్ ఉంటేనే వర్ధిల్లుతుంది. అటు విక్రయదారునికీ, ఇటు కొనుగోలుదారునికీ లాభదాయకంగా ఉంటేనే వికసిస్తుంది. క్లౌడ్ కంప్యూటింగ్ అటువంటి ప్రాతిపదిక మీదనే ప్రస్థానం సాగిస్తోంది. అది మనం కోరినప్పుడు అందించే ఐటీ ముడిసరుకు. డేటాను భద్రపరిచే సర్వర్లు, స్టోరేజి సౌకర్యం, సాఫ్ట్‌వేర్లు, చివరికి అనలిటిక్స్‌ను సైతం తగిన ధర చెల్లించి అద్దెకు తీసుకోవచ్చు, వినియోగించుకోవచ్చు. డేటా సెంటర్ల నుంచి ఈ కంప్యూటింగ్ సేవలను వినియోగించుకోవడమే క్లౌడ్ కంప్యూటింగ్.

కంటికి కన్పించని ఈ ఉత్పత్తి మార్కెట్టును గుర్తిస్తే కళ్లు మిరుమిట్లు గొలుపుతాయి. 2024 నాటికే 60 లక్షల కోట్ల రూపాయలతో ఈ రంగం దినదిన ప్రవర్ధమానం అవుతోంది. మరో ఐదేళ్లలో క్లౌడ్ కంప్యూటింగ్ మార్కెట్ పరిమాణం రెట్టింపు అవుతుందని అంచనా.

**ఎదుగుదలకు కారణాలెన్నో**

వేగంగా విస్తరిస్తున్న టెక్నాలజీలు ఏఐ, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటాలను స్వాగతించి వీటికి తగ్గట్టు డేటాను నిర్మిస్తుండటం క్లౌడ్ కంప్యూటింగ్ పరిశ్రమ వృద్ధికి ప్రధాన కారణం. మరికొన్ని సౌలభ్యాలు క్లౌడ్ కంప్యూటింగ్‌ను వినియోగదారునికి ఆసరాగా నిలుపుతున్నాయి.

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్: ప్రతి పరిశ్రమకూ, ప్రతి కంపెనీకీ డిజిటల్ బదలాయింపు అనివార్యం కావడంతో డేటా అవసరం రోజురోజుకీ పెరుగుతూ వస్తోంది.

హైబ్రిడ్, మల్టీక్లౌడ్ సౌకర్యాలు: వినియోగదారులైన కంపెనీలకు క్లౌడ్ కంప్యూటింగ్ పరిశ్రమ మిశ్రమ, బహుళ సదుపాయాలు కల్పిస్తుండటం ఈ రంగపు ఎదుగుదలకు మరో కారణం. తాత్కాలిక/ శాశ్వత డేటా విక్రయంతో పాటు ఈ రెండింటినీ కలిపిన హైబ్రిడ్ విధానాన్ని డేటా కంపెనీలు అందిస్తుండటం సాధారణ కంపెనీలను ఆకర్షిస్తోంది.

ప్రాంతీయ విస్తరణ: ఎక్కడో సుదూరాన డేటా సెంటర్లు నిర్వహించే దశ నుంచి క్లౌడ్ కంప్యూటింగ్ కంపెనీలు ప్రాంతీయ కేంద్రాల వైపు మొగ్గు చూపుతున్నాయి. మనం వార్తల్లో గమనించే.. హైదరాబాద్, విశాఖపట్టణాల్లో పేరున్న కంపెనీల డేటా సెంటర్ల స్థాపన ప్రతిపాదనలు ఇందులో భాగమే.

సాఫ్ట్‌వేర్ సేవలు: ఒక ప్రోగ్రామ్ రాయించాలంటే ఖర్చుతో కూడుకున్న పని. కొన్ని చోట్ల నిపుణుల లభ్యత ఉండదు. కానీ క్లౌడ్ కంప్యూటింగ్‌ను ఆశ్రయిస్తే సాఫ్ట్‌వేర్ సర్వీసును కొనుగోలు చేయవచ్చు. మన అవసరం నెరవేరుతుంది. క్లౌడ్ కంప్యూటింగ్‌లో కంపెనీలకు కనక వర్షం కురిపిస్తున్నవి సాఫ్ట్‌వేర్ సేవలే.

**బ్యాంకింగ్ రంగానికి వరం:** మిగతా రంగాలకంటే బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసులు, ఇన్స్యూరెన్స్ రంగాలు క్లౌడ్ కంప్యూటింగ్‌పై ఎక్కువ ఆధారపడ్డాయి. డేటా భద్రత, కచ్చితత్వం ఈ రంగాలకు అవసరమైనందున క్లౌడ్ కంప్యూటింగ్ వీటికి వర ప్రసాదంగా అందివస్తోంది.

**అక్కడ లేఆఫ్‌లు.. ఇక్కడ ప్రమోషన్లు**

ఐటీ రంగంలో ఉద్యోగాల తొలగింపు లేని పరిశ్రమగా క్లౌడ్ కంప్యూటింగ్ గుర్తింపు పొందింది. సాధారణ ఐటీ సేవల కంపెనీలు తమ ఉద్యోగులను కుదించినా.. ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మాత్రం తగ్గించుకోవు. మళ్లీ అవకాశాలిస్తే అప్పటికప్పుడు మౌలిక సదుపాయాలను ఏర్పర్చుకోవడం కష్టం. దీంతో ఆ సేవలు కొనసాగిస్తున్నందున క్లౌడ్ కంప్యూటింగ్ పరిశ్రమ ఏ ఒడుదొడుకులూ లేకుండా సాగుతోంది. మంచి వేతనాలు, వైవిధ్యమైన పొజిషన్లు, పరిశ్రమ వేగంగా విస్తరిస్తుండటం కారణంగా ఈ రంగంలో ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయి.

ఈ పరిశ్రమలో ప్రవేశించాలంటే క్లౌడ్ కంప్యూటింగ్ రంగం గురించి విస్తృత అవగాహన చేసుకోవాలి. ఇందులోని వివిధ హోదాలను అర్థం చేసుకొని, అందుకు అనుగుణమైన కోర్సులు చేస్తే సరిపోతుంది.

## జాతీయ రహదారిపై ఇష్టారీతిన వాహనాల పార్కింగ్



**కత్తిపూడి :** గత జనవరిలో కత్తిపూడి వద్ద రోడ్డుపై నిలిపిన లారీని కారు ఢీకొట్టిన ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు. 2025 సెప్టెంబరులో తాళ్లూరు దాబా వద్ద నిలిపి ఉంచిన లారీని కారు ఢీకొట్టడంతో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన దంపతులు మృతి చెందారు. ఈ ప్రాంతంలోనే ఆగిన లారీని ద్విచక్ర వాహనంతో ఢీకొట్టి ఏలేశ్వరానికి చెందిన వ్యక్తి చనిపోయాడు. ఏప్రిల్‌లో మురారి వద్ద ఇదే తరహాలో మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, గండేపల్లి, శంఖవరం: పదహారో నంబరు జాతీయ రహదారిపై సాఫీగా ప్రయాణం సాగిపోతున్న తరుణంలో అకస్మాత్తుగా నిలిపి ఉంచిన వాహనాలతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దివాన్ చెరువు నుంచి పాయకరావుపేట వరకు దాబాలు, మెకానిక్ షెడ్లు, పంక్చర్ దుకాణాల వద్ద ఈ పరిస్థితి అధికం. బ్లాక్ స్పాట్ల కంటే నిలిపిన వాహనాలే ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయి. గండేపల్లి మండలం మురారి వద్ద రాత్రి వేళ రోడ్డుకు అటూ, ఇటూ రాజానగరం- ఏడీబీ రహదారి కూడలికి సమీపంలో తూర్పుగోనగూడెం వద్ద ఎన్‌హెచ్ పక్కనే పంక్చర్ దుకాణాలున్నాయి. రోడ్డుకు ఆనుకునే లారీలు, ఆటోలు నిత్యం నిలిపేస్తున్నారు. మురారిలో ఉన్న దాబాల వద్ద రేయింబవళ్లు వాహనాలు నిలిపేస్తున్నారు. తాజాగా ఉదయం 10.30 గంటల సమయంలో 10 లారీలున్నాయి. యర్రవరం హైవేకి ఆనుకుని నాలుగు రోడ్ల కూడలి ఉండగా, రోడ్డుపైనే అయిదు లారీలు, కారు పార్కింగ్ చేశారు. కత్తిపూడి వద్ద వెహికల్ బే ఉన్నా నిరుపయోగమే. ఇక్కడ పైవంతెన ఎక్కే ప్రాంతంలోనే షెడ్లు వేయడం, వాహనాలు పగలు, రాత్రి నిలుపుదల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వంతెన దిగిన వెంటనే ఉన్న కూడలి వద్దా ఇదే పరిస్థితి. పోలీస్ గస్తీతోపాటు, సర్వీస్ రోడ్డును అందుబాటులోకి తేవాల్సి ఉంది.

అన్నవరం హైవేలోని నమూనా ఆలయం వద్ద రోడ్డుపై కార్లు, వ్యాన్లు, లారీలు పదుల సంఖ్యలో ఇష్టారాజ్యంగా ఆపుతున్నారు.

మల్లేపల్లి వద్ద హైవేపై ఆటోలు నిలిపిఉన్నాయి. ఇక్కడే ట్రక్ బే ఉన్నా వినియోగించడంలేదు. వంతెన ఎక్కే ప్రాంతంలో వాహనాలు నిలుపుతున్నారు. తాళ్లూరు పరిధిలో 8 దాబాలున్నాయి. ఇక్కడ దాబాలకు స్థానికులు అపసవ్య దిశలో వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. జగ్గంపేటలో పైవంతెన దిగిన వెంటనే డౌన్‌లో డైవర్షన్ పాయింట్ ఉంది. ఇక్కడ రోడ్డుపైనే ప్రైవేట్ వాహనాలు ఆపేస్తున్నారు. రామవరం కూడలి సమీపంలో ఉన్న దాబాల వద్ద ఉదయమే 10 లారీలు (ట్రాలీ) రోడ్డుకు ఆనుకుని ఉన్నాయి. రాత్రయితే ఇంకా రెట్టింపే.

## అవ్వతాతల ఆరోగ్యానికి ఓ యాప్

**రాజానగరం:** 60 ఏళ్లు పైబడిన వారికి.. ఊపిరితిత్తులకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే తెలుసుకునేందుకు శ్వాస పథకం పేరుతో ఓ యాప్ తీసుకొచ్చారు. ఇందులో భాగంగా ఏఎన్ఎం, ఎల్‌హెచ్‌పీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వృద్ధులను దగ్గమంటారు. ఇతర అంశాలను పరిశీలిస్తారు. ఇబ్బందులుంటే యాప్‌తో గుర్తిస్తారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా రాజానగరం, చాగల్లులో అమలు చేస్తున్నారు. గురువారం రాజానగరం పీహెచ్‌సీ పరిధిలో చేయగా పనితీరును యాప్ తయారీ సంస్థ మేనేజర్ శ్రీరామ్మూర్తి, డైరెక్టర్ నారాయణరావు పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.సి.హెచ్.వెంకటలక్ష్మి, మంగతాయారు, ఎన్.వి.వి.రమణ, టీపీఎస్ కుమారి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ ట్రక్కు చక్రాలకింద పడి చిన్నారి దుర్మరణం

**దేవరపల్లి :** పొగాకు బంటాలో పనికి వెళ్తూ.. తనతోపాటు తీసుకెళ్లిన కూతురు.. ట్రాక్టర్ ట్రక్కు చక్రాల కిందపడి మృత్యువాత పడడంతో ఆ తండ్రికి అంతులేని శోకమే మిగిలింది. బిడ్డను బాగా చదివించాలని, అందుకు డబ్బులు సంపాదించేందుకు విదేశాలకు పని నిమిత్తం వెళ్లిన తల్లి కడసారి కన్నపేగును చూసుకునేందుకు అక్కడ్నుంచి బయల్దేరారు. పోలీసులు తెలిపిన వివరాలు .. నిడదవోలు మండలం సమిశ్రగూడేనికి చెందిన వేమవరపు రమేష్, లక్ష్మి దంపతులకు స్మైలీ(11) ఏకైక సంతానం. ఆర్థిక ఇబ్బందులతో ఇటీవలే తల్లి లక్ష్మి ఉపాధికోసం కువైట్ వెళ్లడంతో దేవరపల్లి మండలం యర్నగూడెంలోని పిన్ని ఇంట్లో ఉంటూ స్థానిక పాఠశాలలో అయిదో తరగతి చదువుతోంది. రెండు రోజుల క్రితం.. ధుమంతునిగూడెంలో ఉంటున్న తండ్రి వద్దకు వెళ్లింది. గురువారం తనతోపాటు పొగాకు బంటాలో పని ప్రదేశానికి తీసుకువెళ్లారు. ట్రాక్టర్ ఇంజిన్ టైరు పైభాగంలో స్మైలీ, మరో అమ్మాయిని కూర్చోబెట్టారు. గొల్లగూడెం పుంతరోడ్డు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పడంతో స్మైలీ జారిపడింది. ట్రక్కు టైరు ఆ చిన్నారి ఛాతీ మీదుగా వెళ్లింది. గోపాలపురం సీహెచ్‌సీకి తీసుకువెళ్లగా అప్పటికే మృతిచెందిందని వైద్యులు నిర్ధారించారు. ఒక్కగానొక్క బిడ్డ కావడంతో స్మైలీని చిన్నప్పటి నుంచీ అల్లారుముద్దుగా పెంచారని, రెక్కల కష్టంతో బాగా చదివించాలనుకున్నారంటూ బంధువులు అన్నారు. ఘటనపై ఎస్సై సుబ్రహ్మణ్యం వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

కువైట్‌లో ఉన్న తల్లి లక్ష్మికి విషయం తెలియడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. నిన్ను బాగా చదివించాలని నేను



విదేశాలకు వెళ్తే మమ్మల్ని వీడి నువ్వు వెళ్లిపోయావా స్మైలీ అంటూ ఆమె విలపించారు. వెంటనే బయల్దేరి వస్తున్నారు

## శిథిలమైపోయిన ఐటిడిఏ ప్రభుత్వ రెంటల్ హౌసింగ్ కాలనీ

### పట్టించుకోని పై అధికారులు





**అనంతగిరి విశాఖ సమాచారం న్యూస్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో గత 40 ఏళ్ల క్రితం నిర్మించిన పాడేరు ఐటీడీఏ రెంటల్ హౌసింగ్ కాలనీ మండల కేంద్రంలో స్థానికంగా ఉండి విధులు నిర్వహించేందుకు వివిధ శాఖల ఉద్యోగులు అధికారులు నివాస ఉండేందుకు ఈ రెంటల్ హౌసింగ్ కాలనీ నిర్మించారు అయితే క్వార్టర్స్ నిర్మించి నప్పుడు మండల కేంద్రంలో వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా ఉండి సమయానికి పాటించి విధులు నిర్వహించేవారు అయితే ఈ భవనాలు నాణ్యతలోహంతో నిర్మించడం వల్ల కొంతకాలం ఉండి శిథిలవస్తులకు చేరుకున్నాయి అప్పుడు ఈ భవనంలో ఉండే వాళ్లు శిథిలం అయిపోతుందని ఇటువంటి భవనాల్లో నివాసముంటే ఏ క్షణంలో ఏమి సంభవిస్తుందని భయాందోళన గురై కోటర్స్ క్వార్టర్స్ కాళీ చేసి మైదాన ప్రాంతాలైన ఎస్.కోట. జామి. విజయనగరం. వేపాడ. కొత్తవలస. పెందుర్తి. అనకాపల్లి. విశాఖపట్నం. గోపాలపట్నం. సింహాచలం. గాజువాక. వంటి తదితర ప్రాంతాల వెళ్లిపోవడంతో ఈ భవనాలు శిథిలమైపోయి అర్ధంతంగా మిగిలిపోయాయి అయితే ప్రస్తు

ప్రస్తుతం మండల కేంద్రంలో ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు మండల కేంద్రంలో స్థానికంగా ఉండి విధులు నిర్వహించేందుకు సరైన గృహమును లేక దూర ప్రాంతాలైన మైదాన పట్టణ ప్రాంతాల నుండి రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వహిస్తున్నారు అయితే ప్రభుత్వ మండల స్థాయి అధికారుల కొరకు 24 పంచాయతీల్లో ఉన్న మారుమూల గ్రామాల నుండి పనుల నిమిత్తం మండల కేంద్రంలో వస్తారు కానీ గిరి ప్రజలకు నిరాశ మిగులుతుంది అధికారుల కొరకు ఎదురు చూసి ఈరోజు వచ్చింది తిరిగి వారి గ్రామాలకు ప్రయాణం సాగిస్తున్నారు ఇప్పటికైనా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సబ్ కలెక్టర్ పాలకులు స్పందించి అనంతగిరి మండల కేంద్రంలో వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు అధికారులు ఉండేందుకు నూతన రెంటల్ హౌసింగ్ కాలనీ నిర్మించాలని మండల వాసులు 24 పంచాయత్ లో ఉన్న గిరిజన ప్రజలు

## చెరువులో శవమై తేలిన బాలిక



**పి.గన్నవరం :** పి.గన్నవరం మండలం ముంగండలోని సమగ్ర రక్షిత పథకానికి చెందిన మంచినీటి చెరువు(సమ్మర్ స్టోరేజీ ట్యాంకు)లో గ్రామానికి చెందిన కుడుపూడి కరుణ(15) మృతదేహం తేలింది. బాలిక సమీపంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. తల్లిదండ్రులు కుడుపూడి శ్రీనివాస్, నాగలక్ష్మి, ఎస్సై బి.శివకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విద్యార్థిని కుటుంబం జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాల వీధిలో ఉండేది. ఇంటి నిర్మాణం కోసం ఖాళీ చేయాల్సి రావడంతో ఇటీవల ఇక్కడికి సుమారు కిలోమీటరున్నర దూరంలో గల ఇటికలమెరకకు అద్దెకు వెళ్లిపోయారు. విద్యార్థిని పాఠశాలకు వెళ్లి గురువారం సాయంత్రం 5 గంటల తరువాత సైకిల్‌పై ముంగండ శివారు ఇటికలమెరకలోని ఇంటికి వెళ్లింది. అక్కడి నుంచి తిరిగి నానమ్మ వరలక్ష్మి(ఈమె ఎంపీపీ ప్రాథమిక పాఠశాల వీధి) ఉంటున్న ప్రాంతానికి వచ్చింది. కరుణ సైకిల్ ఆ ప్రాంతానికి సమీపంలోని రహదారి చెంతన ఉంది. దానికి అత్యంత సమీపంలోనే చెరువు ఉంది. పాఠశాల నుంచి వచ్చి వెళ్లిన కుమార్తె ఇంటికి చేరుకోపోవడంతో తల్లి అత్త వరలక్ష్మిని ప్రశ్నించింది. తనకు కనిపించలేదని ఆమె బదులిచ్చింది. అనంతరం చెరువులో మృతదేహం తేలి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. ఎస్సై బి.శివకృష్ణ చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేశామన్నారు. తమ కుమార్తె మృతిపై ఎవరిపైనా అనుమానాలు లేవని తండ్రి శ్రీనివాస్ చెబుతున్నారు.

## అసంపూర్తిగా డొక్కా సీతమ్మ అక్విడక్టు టోపాత్



పి.గన్నవరం: పి.గన్నవరం డొక్కా సీతమ్మ అక్విడక్టుకు సంబంధించిన సాగునీటి ట్రఫ్(తొట్టి) టోపాత్(రహదారి పడవను తాడుతో తీసుకెళ్లేవారు నడిచేదారి)పై రెయిలింగ్ అసంపూర్ణంగా ఉండిపోయింది. 2022లో అప్పటి కలెక్టర్ హిమాన్షుశుక్లా మంజూరు చేసిన రూ.40 లక్షల నిధులతో 440 మీటర్ల పొడవునా రెయిలింగ్ ఏర్పాటు చేశారు. నిధుల కొరతతో మిగిలిన పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం రోడ్డు వంతెన మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో దీనిపై దృష్టిసారించాలని అంతా కోరుతున్నారు.

ప్రస్తుత పనుల నేపథ్యంలో..

డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనపై ఉన్న సమస్యలను 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ స్పందించారు. సమస్యను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఓ.ఎన్.జి.సి. నుంచి రూ.62 లక్షలు మంజూరు చేయించారు. రూ.13 లక్షలతో గతంలో రోడ్డు వంతెనపై సోలార్ దీపాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రూ.49.03 లక్షలతో మరమ్మతు పనులు చేస్తున్నారు. టోపాత్‌పై మిగిలిన 240 మీటర్ల మేర రెయిలింగ్ కూడా పూర్తిచేస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని అంతా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల రాకపోకలతో ప్రమాదం

స్థానికులు కొందరు ఈ టోపాత్ మీద నడిచి వెళుతుంటారు. రెయిలింగ్ అసంపూర్ణంగా ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. ఒక వైపున సాగునీటి ట్రఫ్, మరో వైపున గోదావరి నది ఉంది. ఏమాత్రం అదుపుతప్పినా వాటిలో పడిపోవడం ఖాయం. అదే జరిగితే ప్రాణనష్టం జరుగుతుంది. 2022లో 680 మీటర్లకు గాను 440 మీటర్ల మేర రెయిలింగ్ ఏర్పాటు చేసి నిధులు సరిపోక పనిని నిలిపేయాల్సి వచ్చింది. మిగిలిన 240 మీటర్ల మేర ఏర్పాటు చేయాలంటే రూ.20 లక్షలు అవసరం ఉంటుందని జలవనరుల శాఖ ఈఈ కె.వెంకటేశ్వరరావు వివరించారు.

## ప్రజలకు సచివాలయ సేవలపై అవగాహన కల్పించాలి....



**అరకులోయ( విశాఖ సమాచారం) దుంబ్రిగూడ/అరకువేలి :** ప్రభుత్వ సచివాలయాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, సేవల నాణ్యతపై ప్రభుత్వం నిర్వహించే ×ఒ=ా కాల్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని గౌరవ పాడేరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్. లోకేశ్వర రావు అధికారులను ఆదేశించారు. దుంబ్రిగూడ, అరకువేలి మండల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయ సేవల కోసం సిబ్బంది ఎవరైనా అదనంగా డబ్బులు వసూలు చేసినా, లేదా నిర్ణీత సమయంలో సేవలు అందించడంలో విఫలమైనా ప్రజలు తమకు వచ్చే ×ఒ=ా కాల్‌లో నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలకు సిబ్బంది వివరించాలన్నారు. ఎలక్టర్ మ్యాపింగ్ ప్రక్రియను, ఎలక్షన్ ఫార్మ్స్ డిస్పోసల్‌ను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సేవలపై ఆరా తీస్తూ, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో అరకువేలి, దుంబ్రిగూడ మండలాల తహసీల్దారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు మరియు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే ముఖ్యం




**కోటనందూరు:** పరిసరాల పరిశుభ్రతే ముఖ్య ఉద్దేశ్యంగా గ్రామాల్లో 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నారు. కోటనందూరు మండలంలోని పి. కొట్టంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిబ్బంది ప్రదర్శన చేస్తూ ఆరోగ్యపు అలవాట్లపై అవగాహన కల్పించారు. పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సహాయకుడు అప్పలనాయుడు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలహాలతో భార్యను హత్యచేసిన భర్త





**పి.గన్నవరం:** పి.గన్నవరం డొక్కా సీతమ్మ అక్విడక్టుకు సంబంధించిన సాగునీటి ట్రఫ్(తొట్టి) టోపాత్(రహదారి పడవను తాడుతో తీసుకెళ్లేవారు నడిచేదారి)పై రెయిలింగ్ అసంపూర్ణంగా ఉండిపోయింది. 2022లో అప్పటి కలెక్టర్ హిమాన్షుశుక్లా మంజూరు చేసిన రూ.40 లక్షల నిధులతో 440 మీటర్ల పొడవునా రెయిలింగ్ ఏర్పాటు చేశారు. నిధుల కొరతతో మిగిలిన పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం రోడ్డు వంతెన మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో దీనిపై దృష్టిసారించాలని అంతా కోరుతున్నారు.

ప్రస్తుత పనుల నేపథ్యంలో..

డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనపై ఉన్న సమస్యలను 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ స్పందించారు. సమస్యను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఓ.ఎన్.జి.సి. నుంచి రూ.62 లక్షలు మంజూరు చేయించారు. రూ.13 లక్షలతో గతంలో రోడ్డు వంతెనపై సోలార్ దీపాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రూ.49.03 లక్షలతో మరమ్మతు పనులు చేస్తున్నారు. టోపాత్‌పై మిగిలిన 240 మీటర్ల మేర రెయిలింగ్ కూడా పూర్తిచేస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని అంతా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల రాకపోకలతో ప్రమాదం

స్థానికులు కొందరు ఈ టోపాత్ మీద నడిచి వెళుతుంటారు. రెయిలింగ్ అసంపూర్ణంగా ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. ఒక వైపున సాగునీటి ట్రఫ్, మరో వైపున గోదావరి నది ఉంది. ఏమాత్రం అదుపుతప్పినా వాటిలో పడిపోవడం ఖాయం. అదే జరిగితే ప్రాణనష్టం జరుగుతుంది. 2022లో 680 మీటర్లకు గాను 440 మీటర్ల మేర రెయిలింగ్ ఏర్పాటు చేసి నిధులు సరిపోక పనిని నిలిపేయాల్సి వచ్చింది. మిగిలిన 240 మీటర్ల మేర ఏర్పాటు చేయాలంటే రూ.20 లక్షలు అవసరం ఉంటుందని జలవనరుల శాఖ ఈఈ కె.వెంకటేశ్వరరావు వివరించారు.

## అనుమతి లేని నిర్మాణాలను అడ్డుకోండి



**తాళ్లపూడి:** గోదావరి నది సమీపంలో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టి తమ పొట్టకొట్టొద్దని మత్స్యకారులు ఆందోళనకు దిగారు. దీనిపై మత్స్యకారులకు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి టీవీ రామారావు మధ్య వివాదం నెలకొంది. కొవ్వూరులోని గోదావరి గట్టు రావణబ్రహ్మ శివాలయం సమీపం శ్రీనివాస స్నానఘట్టం వద్ద ఏపీ టూరిజం ప్రాజెక్టుకు సంబంధించిన పనులను రామారావు చేపట్టగా మత్స్యకారులు అడ్డుకున్నారు. టూరిస్ట్ బోట్లు నిలపడానికి అక్రమ కట్టడాలను కట్టి వంద కుటుంబాలకు బతుకుదెరువు పోగొడుతున్నారని వారు అన్నారు. వెంటనే అక్రమ కట్టడాలను నిలిపివేసి తమకు న్యాయం చేయాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. దీనిపై మత్స్యకారుల సంఘం నాయకులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో, అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను వెంటనే ఆపాలని కొవ్వూరు తహసీల్దార్ దుర్గాప్రసాద్ ఆదేశించారు. మత్స్యకారులు మాట్లాడుతూ తమ ముత్తాతల నుంచి ఇదే వృత్తిగా బతుకుతున్న తమ పొట్ట కొట్టవద్దని అన్నారు. అంతేకాకుండా తమ పడవలను గోదావరిలోకి వెళ్లనీయడం లేదని వాపోయారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. అనుమతులు వచ్చాకే పనులు చేస్తామని రామారావు అంటున్నారు.

# మిలన్ విన్యాసాల్లో అబ్బురపరిచిన సాహసాలు



నేవీ సిబ్బంది ప్రదర్శిస్తున్న విన్యాసాలను తిలకిస్తున్న ప్రజలు

**విశాఖపట్నం, విశాఖసమాచారం:** విశాఖపట్నం: విశాఖ సాగర తీరం 'ఓ సైనికా' అంటూ దేశభక్తితో మార్మోగింది. భారత నావికాదళం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మిలన్, అంతర్జాతీయ సిటీ పరేడ్ కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. సముద్ర రక్షణలో నావికుల శౌర్యాన్ని ప్రతిబింబిస్తూ చేపట్టిన విన్యాసాలు, కవాతు ప్రతి ఒక్కరిని కట్టిపడేశాయి. ఆర్కేబీచ్‌లో ప్రతిధ్వనించిన బ్యాండ్‌లు, గర్వాన్ని నింపుతున్న నావికుల అడుగుల మోతలు తీర ప్రాంత వాతావరణానికి మరింత ఉత్సవ కళను అద్దాయి.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

పైలెట్‌ల శిక్షణకు, దాడులకు ఉపయోగించే ఫాంటమ్స్ అని



ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

పిలిచే హాక్-ఏజేటీ.. ఫైటర్ జెట్ విమానాల నుంచి బాంబులు వదిలిన విన్యాసాలు ఒళ్లు గగుర్పొడిచేలా సాగాయి. నిశ్శబ్దంగా సముద్ర లోతుల్లో దాక్కొని శత్రు నౌకలు, జలాంతర్గాములపై దాడులకు ఉపయోగించే నేవీ సబ్‌మెరైన్ల రహస్య, విధ్వంసక శక్తిని తెలియజేసేలా 'సబ్‌మెరైన్ సెయిల్ పాస్ట్' పేరుతో నిర్వహించిన ప్రదర్శన కనువిందుగా సాగింది. భారత సాయుధ దళాలు మూడూ



సిటీ పరేడ్‌లో ఆకట్టుకున్న కవాతు

సంయుక్తంగా ఎలా దాడులు చేస్తాయో కళ్లకు కట్టారు. నావెల్ కమాండర్ ఆధ్వర్యంలో ఆర్మీ, నావెల్ ట్రూప్స్.. శత్రు భూభాగంలోకి చేరుకుని యుద్ధ ట్యాంకర్లు, గన్‌లతో లక్ష్యంపై దాడి చేసే విధానం చూపారు.

దేశంలోని అత్యున్నత మెరైన్ కమాండోలు (మార్కోస్) ధ్రువ్ హెలికాప్టర్ల నుంచి ప్రదర్శించిన ధైర్య సాహసాలు మాటల్లో వర్ణించలేనివి. కార్యక్రమానికి వచ్చిన నౌకాదళ ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఆయిల్ రిగ్ భారీ పేలుడు, ఆ వెంటనే మార్కోస్ దాడి.. పడవలపై ఆరెంజ్ పొగను వదులుతూ మిషన్ విజయవంతమంటూ ప్రదర్శించిన తీరు చూసితీరాల్సిందే అన్నట్లు సాగింది. యాంటీ సబ్‌మెరైన్ రాకెట్లను శత్రు జలాంతర్గాములు, నౌకలపైకి ఎలా ఫైర్ చేస్తారనే డెమో ఆకట్టుకుంది. కమాండోలు తమ పారాచూట్‌ల సాయంతో శత్రు భూభాగంలో కచ్చితంగా ఎలా నైపుణ్యంతో దిగుతారో ప్రదర్శించారు. నేవీ కార్యకలాపాల్లో అంతర్భాగమైన హెలికాప్టర్లు సముద్రంలో కీలక పాత్ర పోషిస్తాయి. యుద్ధ, నావికా నౌకలపై అవి ఎలా దిగుతాయి.. ఎలా నౌకలపై నుంచి ఎగురుతాయి అనే పైలెట్‌ల నైపుణ్యాలను 'హెలో ల్యాండింగ్ డెమో' పేరుతో నిర్వహించారు. భూమిపై ఉన్న లక్ష్యాలపై దాడికి, వాయు రక్షణలో కీలకంగా ఉపయోగించే 'హాక్' ఫైటర్ జెట్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బీ చేతక్ హెలికాప్టర్లను ఏంజెల్స్ అని పిలుస్తారు. నాలుగు చేతక్ హెలికాప్టర్లు బహుముఖ ప్రజ్ఞ, యుక్తి సామర్థ్యాలను సమన్వయంగా ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. బీ అదేవిధంగా ఎస్ఏఆర్ (సెర్చ్‌అండ్ రెస్క్యూ)లో భాగంగా సముద్రంలో చిక్కుకున్న బాధితులను రక్షించడం, తరలింపు వంటివి హెలికాప్టర్‌లతో ప్రదర్శించారు.

**సిటీ పరేడ్‌లో ఆకట్టుకున్న కవాతు**

ఓడలో నావికుల జీవితాన్ని, విధులను ప్రతిబింబించేలా శారీరకంగా, ఆరోగ్యంగా ఉండటానికి 'హార్న్ పైప్' నృత్యం ఎంతో వినోదం కలిగిస్తుంది. సీ క్యాడెట్ కార్ప్స్ ప్రదర్శించిన ఈ నృత్యం అలరించింది.

విశాఖ, అరక్కోణంలోని నావికా స్థావరాల నుంచి పనిచేసే తూర్పు నావికా కమాండ్ హాక్, మిగ్-29, చేతక్, ధ్రువ్, కమోవ్, సీకింగ్, పి-81బోయింగ్ వంటి రకాలైన విమానాలతో ఒకేసారి ఆకాశంలో 'కాంపోజిట్ ఫ్లై పాస్ట్' నిర్వహించారు.

సూర్యాస్తమయ సమయంలో దళాలు యుద్ధం నుంచి వైదొలిగినప్పుడు 'బీటింగ్ రిట్రీట్' అనేది సైనిక సంప్రదాయం. బగ్లర్స్ రిట్రీట్ మోగించిన వెంటనే దళాలు పోరాటం ఆపి, విశ్రాంతి తీసుకోవడానికి, మరుసటి రోజు యుద్ధానికి సిద్ధం కావడానికి ఆ యుద్ధభూమి నుంచి వైదొలుగుతాయి. ఈ బీటింగ్ రీట్రీట్ ఆకట్టుకుంది.

చివరిగా తుపాకు లతో కంటిన్యుటీ డ్రిల్ ప్రదర్శనతో మిలన్ హార్బర్ ఫేజ్ కార్యక్రమం ముగిసింది. ప్రదర్శించిన ఈ నృత్యం అలరించింది.

విశాఖ, అరక్కోణంలోని నావికా స్థావరాల నుంచి పనిచేసే తూర్పు నావికా కమాండ్ హాక్, మిగ్-29, చేతక్, ధ్రువ్, కమోవ్, సీకింగ్, పి-81బోయింగ్ వంటి రకాలైన విమానాలతో ఒకేసారి ఆకాశంలో 'కాంపోజిట్ ఫ్లై పాస్ట్' నిర్వహించారు.

సూర్యాస్తమయ సమయంలో దళాలు యుద్ధం నుంచి వైదొలిగినప్పుడు 'బీటింగ్ రిట్రీట్' అనేది సైనిక సంప్రదాయం. బగ్లర్స్ రిట్రీట్ మోగించిన వెంటనే దళాలు పోరాటం ఆపి, విశ్రాంతి తీసుకోవడానికి, మరుసటి రోజు యుద్ధానికి సిద్ధం కావడానికి ఆ యుద్ధభూమి నుంచి వైదొలుగుతాయి. ఈ బీటింగ్ రీట్రీట్ ఆకట్టుకుంది.

చివరిగా తుపాకు లతో కంటిన్యుటీ డ్రిల్ ప్రదర్శనతో మిలన్ హార్బర్ ఫేజ్ కార్యక్రమం ముగిసింది



కార్యక్రమానికి వచ్చిన నౌకాదళ ఉద్యోగుల కుటుంబ సభ్యులు

# ఏయూలోకి 'నో ఎంట్రీ'



**విశాఖపట్నం, విశాఖసమాచారం:** విశాఖ సిటీ : విద్యా వాతావరణానికి ప్రతీకగా నిలవాల్సిన ఆంధ్ర విశ్వవిద్యాలయం గత రెండు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులను ఎదుర్కొంటోంది. విద్యార్థి సంఘాల మధ్య నెలకొన్న విభేదాలు ఘర్షణలకు దారితీయడంతో విశ్వవిద్యాలయ అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. క్యాంపస్‌లో శాంతిభద్రతలు కాపాడేందుకు బయట వ్యక్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధిస్తూ అత్యవసర సర్క్యులర్ జారీ చేశారు. అలాగే రాజకీయ సమావేశాలు, సభలు, ర్యాలీలు, ఆందోళనలు, క్యాండిల్ ర్యాలీలకు అనుమతి లేదని పేర్కొన్నారు.

**ఘర్షణలతో ఉద్రిక్తత**

ఏయూలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఘర్షణలతో అలజడి రేగింది. మంగళవారం సాయంత్రం క్యాంపస్‌లో జరిగిన ఒక కార్యక్రమం ఈ వివాదానికి కేంద్రబిందువుగా మారింది. వర్సిటీ ఆవరణలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'పథ సంచాలన్'/'శాఖ' కార్యక్రమాన్ని నిర్వహించారు. దీన్ని ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు అడ్డుకోవడంతో వివాదం మొదలైంది. విద్యాసంస్థల్లో రాజకీయ, మతపరమైన కార్యక్రమాలు నిర్వహించడం సరికాదని, ఇది విద్యా వాతావరణాన్ని దెబ్బతీస్తుందని ఎస్ఎఫ్ఐ వాదించింది. మరోవైపు, శాంతియుతంగా జరుగుతున్న కార్యక్రమంపై ఎస్ఎఫ్ఐ శ్రేణులు దాడి చేశాయని, తమ కార్యకర్తలను గాయపరిచారని ఏబీవీపీ ఆరోపించింది. దీనికి నిరసనగా బుధవారం ఏబీవీపీ భారీ ఎత్తున రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టింది. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య తోపులాట, వాగ్వాదం జరగడంతో పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

**కీలక ఆంక్షలు**

క్యాంపస్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్న నేపథ్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులు కఠిన ఆంక్షలు అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి గురువారం రిజిస్ట్రార్ కార్యాలయం అత్యవసర నోటీసు జారీ చేసింది. బయటి వ్యక్తుల ప్రవేశంపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. క్యాంపస్‌లో అలజడి సృష్టిస్తున్న బయటి వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబోమని స్పష్టం చేశారు. అలాగే రాజకీయ కార్యకలాపాలకు ఏయూను దూరంగా ఉంచాలని నిర్ణయించారు. రాజకీయ ఉపన్యాసాలు, సమావేశాలు, అనుబంధ కార్యకలాపాలను పూర్తిగా నిషేధించారు. ర్యాలీలు, క్యాంపస్ సామరస్యాన్ని దెబ్బతీసే ర్యాలీలు, క్యాండిల్ మార్చ్‌లపై ఆంక్షలు విధించారు. ఈ నిబంధనలు అతిక్రమించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆ నోటీసులో హెచ్చరించారు.

**అనుమతులపై విచారణ?**

ఏయూలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి అసలు అనుమతులు ఎవరు ఇచ్చారు? ఏ ప్రాతిపదికన ఈ నిర్ణయం తీసుకున్నారు? అనే అంశాలపై ఉన్నతాధికారులు అంతర్గత విచారణ చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. సాధారణంగా విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం క్యాంపస్ ప్రాంగణంలో రాజకీయ, మతపరమైన కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వకూడదనే మార్గదర్శకాలు ఉన్నాయి. అయితే ఏయూలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనుమతి ఎవరు ఇచ్చారు? ఏ స్థాయిలో నిర్ణయం తీసుకున్నారు? అధికారుల ప్రత్యక్ష లేదా పరోక్ష ప్రమేయం ఉందా? పైస్థాయి ఒత్తిళ్లు ఏమైనా ప్రభావం చూపాయా? అనే కోణాల్లో అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై అంతర్గత విచారణ జరుగుతోందన్న వార్తతో ఏయూ పరిపాలన విభాగంలో ఒక్కసారిగా కలకలం రేగింది. గత ప్రభుత్వాల హయాంలో అమలులో ఉన్న నిబంధనలు, ప్రస్తుతం చోటుచేసుకుంటున్న పరిణామాల మధ్య పొంతన లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**విద్యార్థుల్లో ఆందోళన**

ఈ వివాదంలో విద్యార్థి సంఘాల మధ్య పరస్పర ఆరోపణలు కొనసాగుతున్నాయి. ఒక వర్గం యూనివర్సిటీని రాజకీయ వేదికగా మార్చడం సరికాదని పేర్కొంటుండగా, మరో వర్గం తమ భావప్రకటన హక్కును అడ్డుకుంటున్నారని వాదిస్తోంది. పరీక్షలు, అకడమిక్ కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఉద్రిక్తతలు తమ చదువులపై ప్రభావం చూపుతాయేమోనని సాధారణ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సహకార సంఘాల ఉద్యోగస్తులు నిరసన



**తాళ్లపూడి మండలం విశాఖ సమాచారం: ప్రతినిధి (శివ కృష్ణ) :** సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తాళ్లపూడి గోపాలపురం బ్రాంచులకు సంబంధించిన ఉద్యోగులు తాళ్లపూడి జిల్లా సహకార బ్యాంకు నందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా సహకార సంఘ ఉద్యోగుల వర్కింగ్ ప్రెసిడెంట్ బొర్రా రామచంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2051 సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్‌ఎర్ పాలసీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 2019 వ సంవత్సరంలో జీవో 36 ను విడుదల చేయడం జరిగిందని కాని రాష్ట్రస్థాయిలో ఎస్ ఎల్ ఈ సి జిల్లాస్థాయిలో డీఎల్‌ఆసి లు అమలుకు చర్యలుతీసుకోవలసి ఉండగా ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు .2019 సం మరియు 2024 వేతన సవరణ, ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 వరకు పెంచాలన్నారు. 2019 తరువాత సంఘాలలో చేరిన ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి కొన్ని అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అనేక విజ్ఞప్తులు చేసిన ఫలితం లేకపోవడంతో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మేడూరి పోచారావు, కొలపర్తి గంగాధర్ రావు, పాపులు శ్రీనివాస్ ,కొల్లు శేఖర్, హర్షవర్ధన్ రావు, పోసారావు, దుర్గాప్రసాద్ ఆయా సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రక్కిలంక గ్రామంలో హెల్త్ క్యాంప్



**తాళ్లపూడి మండలం విశాఖ సమాచారం :ప్రతినిధి (శివకృష్ణ)** ప్రక్కిలంక గ్రామపంచాయతీలో సోమవారం రెండో శుక్రవారం నిర్వహించే హెల్త్ ఎఫ్ టి సి 104 కార్యక్రమంలో డాక్టర్ హారిక గుప్తా, డాక్టర్ మహమ్మద్ అలీ, ాచీవీ లు పాల్గొని గ్రామ ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు చేసి, అధిక రక్తపోటు, చక్కర వ్యాధిగ్రస్తులను పరీక్షలు నిర్వహించి వారికి మెడిసిన్ అందజేశారు.

# ఆరోగ్య కేంద్రాలుగా అంగన్‌వాడీలు



సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకము

పిల్లలలో వచ్చే సాధారణ వ్యాధులు కొరకు అంగన్ వాడి కేంద్రాలలో మెడిసిన్ కిట్స్ ఉపయోగించుట గురించి అంగన్‌వాడి కార్యకర్తలకు సమాచారం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

| క్రమ సంఖ్య | వ్యాధి | మందుల వివరములు | సూచనలు |
| --- | --- | --- | --- |
| 1. | పిల్లలలో జ్వరము | పారాసిటమాల్ సిరప్ 60 మి.లీ | 2 నెలల [illegible] పిల్లలకు 1 మి.లీ. సిరప్, [illegible] నెల నుంచి 1 సం॥ వరకు 5 మి.లీ. రోజుకు మూడు సార్లు |
| 2. | తెగుట, గీరుకొనుట, గాయాలు | నియోమైసిన్ ఆయింట్ మెంట్ 100 గ్రా॥ | తెగిన, గీరుకున్న లేక గాయమైన చోట శుభ్రంగా నీటితో కడిగి ఆయింట్‌మెంట్ రాయాలి. |
| 3. | తెగుట, గీరుకొనుట, గాయాలు | అబ్జార్బెంట్ కాటన్ 100 గ్రా॥ | తెగిన, గీరుకున్న లేక గాయమైన చోట శుభ్రంగా నీటితో కడిగి ఆయింట్‌మెంట్ రాయాలి. రాసిన తరువాత దూది పెట్టి కట్టు గుడ్డతో (బ్యాండేజ ) కట్టాలి. |
| 4. | కళ్ళు ఎర్రబడుట / చెవి పోటు | సిప్రోఫ్లాక్సాసిన్ చుక్కల మందు 5 మి.లీ. | రెండు చుక్కలు రోజుకు 2 నుండి 3 సార్లు కంటిలో / చెవిలో వేయాలి. |
| 5. | తెగుట, గీరుకొనుట, గాయాలు | పోవిడిన్ అయోడిన్ 500 మి.లీ. | తెగిన, గీరుకున్న లేక గాయమైన చోట శుభ్రంగా నీటితో కడిగి పోవిడిన్ అయోడిన్ లోషన్‌ను దూదితో అద్దాలి. |
| 6. | కట్టు కట్టుటకు | రోలర్ బేండేజీ 10x4 సెం॥మీ | దెబ్బలు తగిలన చోట కట్టు కట్టుట. |
| 7. | దురదలు, గజ్జి | బెంజైల్ బెంజోయేటో ద్రావణం 450 మి.లీ. | దురద, గజ్జి ఉన్నచోట ఆ ద్రావణం చేతులో పోసుకొని రాసుకొవలెను. |
| 8. | దగ్గు, జలుబు | క్లోర్‌ఫెనర్‌మైన మేలియేట్ సిరప్ 2ml /5ml /60ml | 2 నెలలోపు పిల్లలకు 1మి.లీ. సిరప్ 2 నుండి 5 సం॥ వరకు పిల్లలకు 5 మి.లీ. రోజు రాత్రి నిద్రపోయేముందు |
| 9. | నీళ్ళ విరోచనాలు | ఫ్యురజోలిడైన్ సిరప్ 2.5ml /5ml /60ml | 2 నెలలోపు పిల్లలకు 1మి.లీ. సిరప్ 2 నుండి 5 సం॥ వరకు పిల్లలకు 5 మి.లీ. రోజుకి 3 సార్లు |
| 10. | కాలిన గాయాలు | సిల్వర్ సల్ఫా డయాజిన్ 100 గ్రా॥ | కాలిన గాయాలకు శుభ్రమైన చేతులతో రాయాలి. |
| 11. | చేతులు శుభ్ర పరుచుటకు | క్రిమి సంహారక ద్రావణం 1 లీటర్ ( Hand Sanitizer ) | చేతులు శుభ్రం చేసుకొనుటకు |

కమీషనర్
మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ,
ఆంధ్రప్రదేశ్, గుంటూరు

**విశాఖపట్నం, విశాఖసమాచారం:** అయ్యన్నపేట, గరివిడి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతోంది. పోషకాహారం అందించడంతో పాటు ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను పక్కాగా అందిస్తోంది. ఇప్పటికే తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లకు నిధులు కేటాయించగా.. తాజాగా పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. వారికి సకాలంలో ప్రథమ చికిత్స అందించేందుకు ప్రత్యేకంగా మందుల కిట్లను సరఫరా చేస్తోంది. జిల్లాలో ఉన్న 11 ప్రాజెక్టుల్లో ఏడింటి పరిధిలో పంపిణీ చేశారు. మిగిలిన వాటికి త్వరలోనే అందజేస్తామని ఐసీడీఎస్ అధికారులు చెబుతున్నారు.

**ఇదీ పరిస్థితి..**

జిల్లాలో 2,499 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లో అయిదేళ్లలోపు చిన్నారులు 58,493 మంది ఉన్నారు. 7,093 మంది గర్భిణులు, 6,457 మంది బాలింతలకు సేవలు అందుతున్నాయి. వీరిలో చాలామంది అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కిట్లను ఇస్తోంది. ఇప్పటికే 7 ప్రాజెక్టుల పరిధిలో 1676 కిట్లు అందించారు. బొబ్బిలి, బాడంగి, గజపతినగరం, చీపురుపల్లి ప్రాజెక్టులకు అందించాల్సి ఉంది. మరోవైపు ప్రసవ సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో కార్యకర్తలు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

**సరఫరా ఇలా..**

11 రకాల మందులతో కూడిన కిట్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. పిల్లలకు జ్వరం వస్తే పారాసిటమాల్ సిరప్ అందిస్తారు. గాయాలైతే కాటన్ బ్యాండేజీ, అయోడిన్ ఇస్తారు. కళ్లు ఎర్రబడటం, చెవి పోటు, దురద, మంట, దగ్గు, జలుబు, తెగడం.. తదితర వాటికి సైతం మందులున్నాయి. అత్యవసరమైతే సమీపంలోని పీహెచ్‌సీలకు పంపించే వెసులుబాటు కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. కార్పొరేట్ తరహాలో ప్రీస్కూల్ విద్య అందుతోంది. దీనిలో భాగంగా ప్రభుత్వం మందుల కిట్లను ఇస్తోంది. ఇవి పూర్తిగా సురక్షితం. కార్యకర్తలకు ఇప్పటికే అవగాహన కల్పించాం. తక్కువ డోసుతో ఉంటాయి

# పథకాలతో వ్యాపారవేత్తలుగా ఎదిగే అవకాశం

**విశాఖపట్నం, విశాఖసమాచారం:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల ఆర్థిక ప్రగతికి కృషి చేస్తోంది. ఇందులో భాగంగా 'ఒక కుటుంబానికి.. ఒక వ్యాపారవేత్త' నినాదంతో ముందుకెళుతోంది. ఈ సంకల్పాన్ని పట్టణ ప్రాంతాల్లో పండగలా నిర్వహించాలని భావిస్తోంది. ఈ మేరకు మెప్మా ఆధ్వర్యంలో వివిధ పథకాలను అమలు చేస్తూ వారి ఉపాధికి బాటలు వేస్తోంది. బ్యాంకు లింకేజీ, జీవనోపాధులు, పీఎం స్వానిధి, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, ముద్ర యోజన, ఎంఎస్ఎంఈ, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంలను దరి చేరుస్తోంది.

**అధికారిక వెబ్‌సైట్ ద్వారా..**

లైవ్లీ హుడ్ ప్రమోషన్ సెల్(ఎల్‌హెచ్‌పీ సెల్) ద్వారా వ్యాపారవేత్తలను తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలో విజయనగరం, బొబ్బిలి, రాజాం, నెల్లిమర్లలో 8,419 సంఘాలు ఉండగా.. 90,556 మంది సభ్యులు కొనసాగుతున్నారు. వీరికి జీవనోపాధులు కల్పించేందుకు ఒక్కో ఆర్పీకి నాలుగు యూనిట్ల చొప్పున లక్ష్యం విధించారు.

# ప్రజల రక్షణ దృష్ట్యా SI రామకృష్ణ



మైనార్లకు కౌన్సిలింగ్

**తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి విశాఖ సమాచారం:** ప్రతినిధి (శివకృష్ణ )మండలం కేంద్రమైనతాళ్లపూడి మెయిన్ మార్కెట్లో నిత్యం చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చే ప్రజల దృష్ట్యా, ప్రతిరోజు తాళ్లపూడి ట్రాఫిక్ నియంత్రణ కొరకు పోలీస్ డిపార్ట్మెంట్ ప్రతిరోజు ఏదోవొక కూడలి లో గస్తీ నిర్వహిస్తూనే ఉన్నారు,వాహనాలు దొంగతనం జరగకుండాతాళ్లపూడి ాx ు. రామకృష్ణ నిత్యం శ్రేమిస్తూనే ఉన్నారు వాహనదారులుడ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా, హెల్మెట్ లేకున్నా, మైనర్లు రేషడ్రైవింగ్ చేసిన,మధ్యంసేవించి వాహనం నడిపిన వారి పట్ల కఠినచర్యలుతీసుకుంటున్నారు. శుక్రవారం జరిగిన చెకింగ్ లో కాగితాలు లేని కొన్ని వాహనాలకు ఫైన్ వేశారు. వాహనాల నడిపే మైనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.




## హే బలవంత్: ఆడియన్స్ కు మంచి పైసా వసూల్ సినిమా




టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను సొంతం చేసుకున్న నటుడు సుహాస్ మరోసారి పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం హే బల్‌వంత్ ఫిబ్రవరి 20న విడుదలకు సిద్ధమవుతోంది. టైటిల్ మార్చిన తర్వాత నిర్వహించిన నాట్ ఏ టైటిల్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్ కి హీరో సందీప్ కిషన్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్ కు తన గ్రీటింగ్స్ ను తెలిపారు.

రీసెంట్ గా వరుస సక్సెస్‌లతో గుర్తింపు తెచ్చుకున్న బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్లపై ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశూల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి. నరేంద్ర రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఫుల్ లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. సుహాస్ సరసన శివానీ నాగారం కథానాయికగా నటించగా, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి చొక్కారాపు కీలక పాత్రలు పోషించారు. వివేక్ సాగర్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు.

ఈవెంట్‌లో సందీప్ కిషన్ మాట్లాడుతూ, వంశీ నందిపాటి పేరు గత కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో వినిపిస్తోందని, ఆయన కాన్ఫిడెన్స్ ను మెచ్చుకోవాలి అన్నారు. సుహాస్ కథను నమ్మి సినిమాలు చేసే హీరో అని, ఈ సినిమాతో మరోసారి ఆడియన్స్ మనసులు గెలుస్తాడనే నమ్మకం ఉంది. టీజర్ ఆసక్తికరంగా ఉంది. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధిస్తుందన్నారు. సుహాస్ మాట్లాడుతూ, తనను ఎప్పుడూ ఎంకరేజ్ చేసే సందీప్ కిషన్‌కు థాంక్స్ చెప్పారు. ఈ మూవీ కోసం మా టీమ్ అంతా ఎంతో కష్టపడ్డారు. మ్యూజిక్ డైరెక్టర్ వివేక్ సాగర్ ఈ సినిమాను మ్యూజికల్ నైట్‌లా తీర్చిదిద్దారు. నిర్మాత ఖర్చు విషయంలో ఎలాంటి రాజీ పడకుండా సినిమాను నిర్మించారు. డైరెక్టర్ గోపీ తన కలను ఈ సినిమాతో నెరవేర్చుకున్నాడని, హే బల్‌వంత్‌తో నా కెరీర్‌లో బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్‌బస్టర్ వస్తుందని నమ్ముతున్నానన్నారు.

శివానీ నాగారం మాట్లాడుతూ, టైటిల్ మారినప్పుడు కొంత టెన్షన్ ఉన్నా, కంటెంట్‌పై మాకు పూర్తి నమ్మకం ఉందని, ఈ సినిమా ఎమోషన్, ఎంటర్టైన్‌మెంట్, ఫ్యామిలీ రిలేషన్స్.. అన్నీ కలిపిన ఒక ప్యాకేజ్ లా ఉంటుందని, థియేటర్ల నుంచి ఆడియన్స్ నవ్వుకుంటూ బయటకు వస్తారని తెలిపారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ, డేట్ మారినా, టైటిల్ మారినా ఫిబ్రవరి 20న మా సినిమా సృష్టించే ఇంపాక్ట్ మారదు. లవ్, ఎంటర్‌టైన్‌మెంట్, తండ్రీకొడుకుల ఎమోషన్ ఈ సినిమాకు బలం. ఆడియన్స్ డబ్బుకు పూర్తి న్యాయం చేసే పైసా వసూల్ ఎంటర్‌టైనర్ ఇది అని నమ్మకం వ్యక్తం చేశారు. అదే స్టేజ్ పై డైరెక్టర్ గోపీకి రెండో సినిమా అడ్వాన్స్ ఇవ్వడం సినిమాపై ఉన్న నమ్మకాన్ని తెలియజేసింది.

## "నేను కేవలం తెలుగు నటిని మాత్రమే కాదు.." మంచు లక్ష్మి



వరుస ప్రయోగాలతో ఆకట్టుకునే మంచు లక్ష్మి, ఇప్పుడు 'బుకీ' సినిమాతో మరో క్రేజీ రోల్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. రీసెంట్‌గా జరిగిన ఈ చిత్ర ప్రెస్ మీట్ లో ఆమె కెరీర్ లాంగ్వేజ్ పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. గణేష్ చంద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అజయ్ ధీషన్, ఆర్.కె. ధనుష ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, వరల్డ్ వైడ్ గా విడుదల కానుంది.

ప్రెస్ మీట్ లో మంచు లక్ష్మికి భాషల పరంగా ఒక ఇంట్రెస్టింగ్ ప్రశ్న ఎదురైంది. తమిళంలో ఆమె స్లాంగ్ ఎలా ఉంటుందో చూడాలని ఉందని, అక్కడ వర్క్ చేయడం ఎలా అనిపించిందని ఒక రిపోర్టర్ అడిగారు. దానికి సమాధానంగా ఆమె తమిళంలో అనర్గళంగా మాట్లాడి అందరినీ సర్ప్రైజ్ చేశారు. తాను పుట్టి పెరిగింది అంతా చెన్నైలోనే అని, అందుకే తనకు తమిళం చాలా బాగా వచ్చని క్లారిటీ ఇచ్చారు.

ఇక వేరే భాషల్లో నటించడంపై మంచు లక్ష్మి చాలా గర్వంగా ఉందని చెప్పుకొచ్చారు. "సాధారణంగా మన దగ్గర వేరే భాషల వాళ్ళను నెత్తిమీద పెట్టుకుంటాం కానీ, మన వాళ్ళను మాత్రం బయట అడుగు పెట్టనివ్వరని నేను ఎప్పుడూ కంప్లైంట్ చేస్తుంటాను. అలాంటిది నేను మలయాళం, తమిళం, హిందీ వంటి భాషల్లో సినిమాలు చేయడం నాకు చాలా సంతోషాన్నిస్తోంది" అని ఆమె తెలిపారు. ఒక ఆర్టిస్ట్ గా తనను తాను ఒకే భాషకు పరిమితం చేసుకోవడం ఇష్టం లేదని ఆమె స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని భాషల్లో సినిమాలు చేయాలని ఉందని తన మనసులోని మాటను బయటపెట్టారు. తనను కేవలం తెలుగు నటిగా మాత్రమే కాకుండా, ఒక ఇండియన్ యాక్ట్రెస్ లేదా వరల్డ్ యాక్ట్రెస్ గా పిలిపించుకోవడమే తనకు ఇష్టమని ఆమె పేర్కొన్నారు. ఆమెలోని ఈ పాన్ ఇండియా విజన్ ను అక్కడ ఉన్న వారంతా మెచ్చుకున్నారు. ఈ 'బుకీ' సినిమాలో లక్ష్మీ మంచు క్యారెక్టర్ చాలా పవర్ ఫుల్ గా ఉండబోతోందని చిత్ర యూనిట్ తెలిపింది. సునీల్, పాండియరాజన్ వంటి సీనియర్ నటులు కూడా ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. మీరా విజయ్ ఆంటోనీ సమర్పణలో వస్తున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో మంచి బజ్ ఉంది. మంచు లక్ష్మి తన విలక్షణమైన నటనతో ఈ చిత్రానికి మెయిన్ పిల్లర్ గా నిలిచారని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రెస్ మీట్ లో తన మాటలతో మరోసారి అందరినీ ఆకట్టుకున్నారు మంచు లక్ష్మి. ఇక ఫిబ్రవరి 20న థియేటర్లలో విడుదల కానున్న 'బుకీ' మంచు లక్ష్మి కెరీర్ లో ఎలాంటి మలుపు తిప్పుతుందో వేచి చూడాలి.

## చైతూ కోసం రంగంలోకి ఆ ముగ్గురు!



సినిమా మేకింగ్‌లో భారీ మార్పులు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఓటీటీల ప్రభావం పెరగడం, మూవీ బడ్జెట్‌లు కూడా భారీగా పెరగడంతో ప్రొడక్షన్ పరంగా భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బడ్జెట్ డిమాండ్‌ని బట్టి ఒక్కో సినిమాకు రెండు మూడు ప్రొడక్షన్ కంపనీలు కలిసి సినిమాలు నిర్మిస్తున్నాయి. వాటికి జీ స్టూడియోస్ కూడా తోడవ్వడంతో ఆ ప్రాజెక్ట్‌కు మరింత బలం చేకూరుతోంది. ఇప్పుడు ఇదే తరహాలో హీరో నాగచైతన్య కోసం రంగంలోకి ముగ్గురు దిగేస్తున్నారు.

టైర్ టు హీరోల్లో ఆ మధ్య రేసులో కాస్త వెనకబడ్డ హీరో నాగచైతన్య. అక్కినేని ఫ్యామిలీ నుంచి ఎంట్రీ ఇచ్చినా ఇప్పటికీ ఆస్థాయి స్టార్‌డమ్‌ని దక్కించుకోలేకపోతున్నాడు. తన టాలెంట్‌కు తగ్గ కథలు లభించకపోవడంతో నాగచైతన్యలో ఉన్న ఒరిజినల్ ప్రొటెన్షియాలిటీని ఇంత వరకు ఏ డైరెక్టర్ బయటికి తీసుకురాలేకపోతున్నాడు. దీంతో బాక్సాఫీస్ వద్ద తన సత్తాని అనుకున్న స్థాయిలో చూపించలేకపోతున్నాడు. గతంలో పోలిస్తే ఇప్పుడు మంచి జోష్ చూపిస్తున్న నాగచైతన్య వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతున్నాడు.

-తండేల్- మూవీతో సూపర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్న నాగచైతన్య ఈ సినిమాతో రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి అందిరి దృష్టిని ఆకర్షించాడు. ఇదే ఊపుతో ఇప్పుడు -విరూపాక్ష- ఫేమ్ కార్తీక్ దండు డైరెక్షన్‌లో రూపొందుతున్న మిస్టక్ థ్రిల్లర్ అడ్వెంచరస్ యాక్షన్ డ్రామా -వృషకర్మ-లో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుక రానుంది. ఇదిలా ఉంటే చైతూ తన 25వ మూవీని వేసవిలో పట్టాలెక్కించబోతున్నాడు. దీన్ని ప్రతిష్టాత్మకంగా భావించి సరికొత్తగా తెరపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే దీనికి సంబంధించిన పక్కా ప్లాన్ అంతా రెడీ అయిపోయింది. ఈ మూవీకి -బెదురులంక- ఫేమ్ క్లాక్స్ దర్శకత్వం వహించనున్నాడు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలయ్యాయి. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై అక్కినేని నాగార్జున నిర్మించబోతున్నారు. సహ నిర్మాతగా బన్నీ వాసు వ్యవహరిస్తుండగా జీ స్టూడియోస్ సమర్పిస్తోంది

మేజర్ ప్రొడ్యూసర్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ వ్యవరిస్తుండగా నాన్ థియేట్రికల్ ఓటీటీ పార్ట్నర్‌గా జీ స్టూడియోస్ వ్యవహరిస్తోంది. నాగచైతన్య క్రేజ్‌ని పెంచి అతని మార్కెట్‌ని భారీ స్థాయికి చేర్చే మూవీగా దీన్ని భారీ స్థాయిలో తెరపైకి తీసుకొస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇందులో చైతూకు జోడీగా నటించే క్రేజీ హీరోయిన్ ఎవరు? .. కీలక పాత్రల్లో ఎవరెవరు నటిస్తార్నది త్వరలోనే తెలియనుంది.

## రెండో పెళ్లికి సిద్ధమైన గబ్బర్.. వైరల్



టీమిండియా మాజీ స్టార్ ఓపెనర్, అందరూ ప్రేమగా 'గబ్బర్' అని పిలుచుకునే శిఖర్ ధవన్ తన జీవితంలో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతున్నారు. గత కొంతకాలంగా ప్రేమలో ఉన్న శిఖర్ ధావన్ మరియు సోఫీ షైన్ త్వరలోనే వివాహ బంధంతో ఒకటి కాబోతున్నారు. వీరి పెళ్లి వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 19న జరిగిన సంగీత్ వేడుకకు సంబంధించిన ఫోటోలను శిఖర్ సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి కాస్తా వైరల్‌గా మారాయి. 40 ఏళ్ల శిఖర్ ధవన్ తన సంగీత్ వేడుకలో ఎంతో ఉత్సాహంగా కనిపించారు. సోఫీ షైన్‌తో కలిసి దిగిన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ.. "సంగీత్ నైట్.. ఆల్మోస్ట్ ది ధావన్స్" (ఞఖఅన్ర్తవవ్ చీఅన్ర్తష్ట్, -చాశ్రీఎశీర్ ష్త్రవ ఇష్ఖు-ఖుఅం) అనే క్యాప్షన్‌ను జోడించారు. ఈ ఫోటోలను చూసిన అభిమానులు, తోటి క్రికెటర్లు గబ్బర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వీరిద్దరి నిశ్చితార్థం ఈ ఏడాది జనవరి 2వ తేదీన జరిగిన సంగతి తెలిసిందే. సోఫీ షైన్ ఒక ప్రముఖ మోడల్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. గత కొంతకాలంగా శిఖర్ ధావన్, సోఫీ కలిసి ఉన్న వీడియోలు, రీల్స్ ఇంటర్నెట్‌లో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. వీరిద్దరి మధ్య ఉన్న కెమిస్ట్రీ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. అయేషా ముఖర్జీతో విడాకుల తర్వాత శిఖర్ జీవితంలోకి సోఫీ ప్రవేశించింది.

తొలి వివాహం.. విడాకులు

శిఖర్ ధావన్ గతంలో అయేషా ముఖర్జీని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. వీరికి జోరావర్ అనే కుమారుడు ఉన్నాడు. అయితే మనస్పర్థల కారణంగా వీరిద్దరూ 2023లో అధికారికంగా విడాకులు తీసుకున్నారు. కొడుకు జోరావర్ ప్రస్తుతం తల్లితోనే ఉంటున్నాడు. శిఖర్ తన కుమారుడిని ఎంతగా ప్రేమిస్తారో, అతని కోసం ఎంతగా తపిస్తాడో సోషల్ మీడియా పోస్టుల ద్వారా చాలాసార్లు బయటపడింది. విడాకుల తర్వాత మానసిక వేదనను అనుభవించిన శిఖర్ ధావన్.. ఇప్పుడు సోఫీ షైన్ రాకతో మళ్లీ సంతోషంగా కనిపిస్తున్నారు. త్వరలోనే వీరి వివాహం జరగనుండగా.. పెళ్లి తేదీ గురించి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. క్రికెట్ మైదానంలో పరుగుల వర్షం కురిపించిన గబ్బర్, ఇప్పుడు వ్యక్తిగత జీవితంలో కూడా నిలకడైన సంతోషాన్ని పొందాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## ఆస్ట్రేలియా, శ్రీలంకలనే ఓడించింది..




టీ20 వరల్డ్ కప్ 2026 ఉత్కంఠభరితమైన రెండో దశకు చేరుకుంది. మొత్తం 20 జట్లతో మొదలైన ఈ మెగా టోర్నీలో ఇప్పుడు కేవలం 8 జట్లు మాత్రమే మిగిలాయి. ఫిబ్రవరి 21 నుంచి సూపర్-8 పోరు ప్రారంభం కానుంది. అయితే ఈ సూపర్-8కు చేరిన జట్లలో నాలుగు జట్లు మాత్రం గ్రూప్ స్టేజ్‌లో ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి అజేయంగా నిలిచాయి. ముఖ్యంగా ఈ జాబితాలో ఉన్న మూడో జట్టు గురించి ఎవరూ కనీసం ఊహించలేదు. సూపర్-8లో గ్రూప్-1ను విశ్లేషకులు 'గ్రూప్ ఆఫ్ డెత్' అని పిలుస్తున్నారు. ఇందులో భారత్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే ఉన్నాయి. విశేషం ఏంటంటే, ఈ నాలుగు జట్లు గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఇప్పుడు ఇవన్నీ ఒకే గ్రూప్‌లో ఉండటంతో, కేవలం రెండు జట్లు మాత్రమే సెమీఫైనల్‌కు వెళ్లే అవకాశం ఉంది. ఇక్కడ ఒక చిన్న పొరపాటు చేసినా టోర్నీ నుండి నిష్క్రమించాల్సిందే. ఆతిథ్య భారత్ గ్రూప్ దశలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. పాకిస్థాన్, నమీబియా, నెదర్లాండ్స్‌పై ఘనవిజయాలు సాధించడమే కాకుండా, అమెరికాతో జరిగిన ఉత్కంఠభరిత పోరులోనూ విజయం అందుకుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అనే మూడు విభాగాల్లోనూ సమతుల్యంగా కనిపిస్తోంది. గత ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా.. ఈసారి కూడా టైటిల్ వేటలో బలంగా ఉంది. గ్రూప్-డీలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన ప్రోటీస్ జట్టు.. భారత్ తర్వాత అత్యుత్తమ నెట్ రన్ రేట్ కలిగి ఉంది. వారి బౌలింగ్ విభాగం ప్రత్యర్థులను వణికిస్తోంది. ముఖ్యమైన మ్యాచ్‌ల్లో ఒత్తిడికి లోనవ్వకుండా ఉంటే ఈసారి వారు కప్పు కొట్టడం ఖాయం. ఈ టోర్నీలో అతిపెద్ద సంచలనం ఎవరంటే అది నిస్సందేహంగా జింబాబ్వేనే. గ్రూప్ దశలో ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి మాజీ ఛాంపియన్లను మట్టికరిపించి అజేయంగా నిలిచింది. జింబాబ్వే ఇలాంటి ప్రదర్శన చేస్తుందని ఎవరూ కలలో కూడా ఊహించలేదు. ఇప్పుడు సూపర్-8లో భారత్, దక్షణాఫ్రికా వంటి జట్లకు కూడా వీరు గట్టి పోటీనిచ్చేలా కనిపిస్తున్నారు. వెస్టిండీస్ జట్టు మళ్లీ పాత రోజులను గుర్తుకు తెస్తోంది. తమ పవర్‌హిట్టింగ్‌తో గ్రూప్ స్టేజ్‌లో ప్రత్యర్థులను చిత్తు చేశారు. 2016 ప్రపంచకప్‌లో భారత్‌కు ఇచ్చిన షాక్ ఇప్పటికీ అభిమానుల కళ్లముందే ఉంది. ఇప్పుడు మళ్లీ అదే గ్రూప్‌లో ఉండటంతో విండీస్ జట్టంటే టీమిండయాకు ప్రధాన ముప్పుగా మారింది. అజేయంగా నిలిచిన ఈ నాలుగు జట్ల మధ్య సూపర్-8 పోరు రణరంగాన్ని తలపించనుంది. ఇందులో ఎవరు సెమీస్ చేరుతారో చూడాలి!

## ఈసారి సూపర్-8లోనే ఓడిద్దాం!




ఎప్పుడైనా సరే దక్షిణాఫ్రికా జట్టు ప్రమాదకరమే. భారత్ మాదిరిగానే సఫారీ టీమ్ కూడా గ్రూప్ స్టేజ్‌లో నాలుగుకు నాలుగు మ్యాచుల్లోనూ గెలిచి సూపర్ -8కి చేరింది. కెప్టెన్ ఐదెన్ మార్క్రమ్ 4 ఇన్నింగ్స్‌ల్లో 178 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అందరికంటే ఎక్కువగా ఫోర్లు (24) కొట్టిన బ్యాటరూ అతడే. అలాగని రికెల్‌టన్, డేవిడ్ మిల్లర్‌ను తక్కువగా అంచనా వేయకూడదు. నయా ఏబీడీగా పేరొందిన డెవాల్డ్ బ్రెవిస్ ఎలాంటి పరిస్థితుల్లోనైనా మ్యాచ్‌ను మలుపు తిప్పేస్తాడు. క్వింటన్ డికాక్, ట్రిస్టన్ స్టబ్స్ కుదురుకుంటే ప్రత్యర్థి బౌలర్లు కకావికలమే. ఆల్‌రౌండర్ జాబితాలో యాన్సన్‌ను తేలికగా తీసుకొంటే ముప్పు తప్పదు. ఓపెనింగ్ బౌలింగ్ వేసే అతడు.. లోయర్ ఆర్డర్‌లో భారీ షాట్లు కొట్టగల సమర్థుడు. యాన్సన్‌తోపాటు లుంగిడి ఎంగిడి, మఫాకా, నోకియా, కేశవ్ మహరాజ్ బౌలింగ్‌తో సవాల్ తప్పదు. గత టీ20 ప్రపంచకప్ తర్వాత భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండు టీ20 సిరీస్‌లు జరిగాయి. రెండింటినీ టీమ్‌ఇండియానే కైవసం చేసుకుంది. డిసెంబర్ 2024లో సౌతాఫ్రికాకు భారత్ వెళ్లింది. నాలుగు టీ20ల సిరీస్‌ను టీమ్‌ఇండియా 3-1తో గెలుచుకుంది. ఇక గతేడాది ఆఖర్లో భారత్ పర్యటనకు వచ్చిన సఫారీ జట్టుకూ షాక్ తప్పలేదు. ఐదు టీ20ల సిరీస్‌ను 3-1తో భారత్ సొంతం చేసుకుంది. ఒక మ్యాచ్ వర్షం వల్ల రద్దైంది. ఈ రెండు సిరీసుల్లోనూ తిలక్ వర్మ, వరుణ్ చక్రవర్తి టాప్ బ్యాటర్, బౌలర్‌గా నిలిచారు. ఇప్పుడు మంచి ఫామ్‌లో ఉన్న వీరిద్దరూ మరోసారి రాణించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. భారత జట్టులో అభిషేక్ శర్మ మినహా.. మిగతావారంతా మంచి ఫామ్‌లోనే ఉన్నారు. సూపర్-8లో అభిషేక్ నుంచి నిఖార్సైన ఇన్నింగ్స్ ఒక్కటి వస్తే చాలు.. అంతా సెట్ అవుతుంది. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో వరుణ్ చక్రవర్తి (9) రెండో స్థానంలో ఉన్నాడు. అత్యధిక పరుగుల లిస్ట్‌లో ఇషాన్ కిషన్ (176 రన్స్) టాప్-5లో ఉన్నాడు. సూర్య, తిలక్, హార్దిక్ మరోసారి బ్యాట్‌ను ఝుళిపిస్తే టీమ్‌ఇండియాకు తిరుగుండదు. ఇక్కడ జట్టు కూర్పే కీలకం కానుంది. ఫైనల్ ఌ×లో ముగ్గురు స్పిన్నర్లకు చోటు ఇస్తుందా? ఇద్దరు ప్రధాన పేసర్లతో బరిలోకి దిగుతుందో కూడా ఆసక్తికరమే.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, vspnews4@gmail.com